నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

తోపుడు బండ్లు రహదారి పక్కన నిలుపరాదు

● శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్

నవతెలంగాణ-జైపూర్



తోపుడుబండ్లతో వ్యాపారం చేస్తున్న వారు రహదారి పక్కన తోపుడు బండ్లు నిలుపరాదని శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ సూచించారు. మంగళవారం ఇందారం బస్టాండ్ వద్ద వాహనాలు తనిఖీ చేసిన ఆయన తోపుడుబండ్ల యజమానులతో మాట్లాడారు. రోడ్డుకు ఇరువైపులా మిర్చి, పానీ పూరి, బండ్లు ఏర్పాటుచేసి వ్యాపారం చేస్తున్నప్పుడు రోడ్డుపై రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ప్రశాంత్ తోపుడుబండ్ల ఏర్పాటు కారణంగా వాహనాల రాకపోగాలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని సూచించారు. ఇకముందు రోడ్డు ఇరువైపులా వ్యాపారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఓసీ ఉద్యోగులకు క్విజ్ పోటీలు

నవతెలంగాణ-నస్పూర్



బొగ్గు నాణ్యత వారోత్సవాల సందర్భంగా మంగళవారం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్‌లో ఉద్యోగులకి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్సాహంగా శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగులందరూ పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి నాణ్యత వారోత్సవాల ముగింపు 20న బహుమతులు ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో గని ఇన్‌చార్జ్ మేనేజర్ ఐ శ్రీనివాస్, క్వాలిటీ ఇన్‌చార్జి ఎస్‌కే కమురుద్దీన్, గుర్తింపు సంఘం జాయింట్ సెక్రటరీ రాచర్ల చంద్రమోహన్, ఫిట్ సెక్రటరీ మోతే లచ్చన్న, అధికారులు ఎస్ శ్యామ్ సుందర్, బి శంకర్, జలాలుద్దీన్, కెమిస్ట్ సమ్మయ్య పాల్గొన్నారు.

చదువుతో పాటు ఆటల్లో రాణించాలి

● ఎంజేపీలో బాక్సింగ్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-హాజీపూర్

విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని 13వ బెటాలియన్ కమాండెంట్ రాములు అన్నారు. మంగళవారం మండలంలోని గుడిపేట మహాత్మాజ్యోతి బా పులే గురుకులంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అండర్-14, 17, విభాగాల బాక్సింగ్ పోటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడారు. విద్యార్థి దశలో క్రీడలో పథకాలు సాధిస్తే ఉద్యోగ సాధన సులువవుతుందన్నారు. తాను కూడా క్రీడా కోటలోనే పోలీస్ ఉద్యోగం సాధించానని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి ఒలంపిక్స్ వరకు వెళ్ళాలని విద్యార్థులకు సూచించారు. ఫిట్నెస్ కోసం రోజు ఒక గంట కేటాయించాలని, బాల్యం నుంచే మంచి శరీర దారుఢ్యం ఉంటే భవిష్యత్ బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ ప్రిన్సిపాల్ సేరు శ్రీధర్, ఆర్ఐ శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఫని రాజా, బాక్సింగ్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా సెక్రటరీ శేఖర్, జాయింట్ సెక్రటరీ కొట్టే దేవేందర్, పీడీ సురేష్, పీఈటీ నగేష్ పాల్గొనారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికే ఇందిరా మహిళా శక్తి పథకం

● మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-లక్షెట్టిపేట

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం అమలు పరుస్తోందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మండలంలోని గుల్లకోట గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా లక్ష్మీప్రసన్న గ్రామసంఘం అధ్వర్యంలో పెరటి, కోళ్ళ మదర్ యూనిట్‌ను డీఆర్‌డీఓ కిషన్, హాజీపూర్ తహసీల్దార్ శ్రీనివాస్‌రావు దేశ్ పాండేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్యాంటీన్‌లు, మీ సేవ కేంద్రాలు, డెయిరీ ఫామ్, పెరటి కోళ్ళ పెంపకం, కోళ్ళ ఫామ్ ఏర్పాటుతో పాటు అనేక అంశాల ద్వారా అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. అనంతరం మండలంలోని గుల్లకోట, బలరావుపేట, జెండావెంకటాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.

సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

● ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్

నవతెలంగాణ-జైపూర్

ఉపాధ్యాయుల సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి వచ్చిన ఆయనకు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘణంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ సమస్యలు వివరించడంతో పాటు వినతి పత్రాన్ని అందజేశారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల సమస్యను సునాయసంగా పరిష్కరించిన ప్రభుత్వం పెండింగ్ బిల్లుల విషయంలో ఆలస్యం జరిగినప్పటికీ పరిష్కారమవుతుందని అన్నారు. ఉపాధ్యాయులు కూడా కొంత సమన్వయం పాటించాల్సిన అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఎడ్యూకేషన్ చైర్మన్ మురళీధర్, ఎడ్యూకేషన్ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశ్ దృష్టికి తీసుకుపోనున్నానని తెలిపారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సహకారంతో పాటు ఇతర పెద్ద నాయకులతో కలిసికట్టుగా సమస్యలు పరిష్కరించటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం స్థానిక నాయకులు సహకరించి మొదటి ప్రధాన్యతగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్సీగా పదవీ బాధ్యతలు చేపట్టిన తదుపరి మొదటి సారి మండలానికి వచ్చిన ఆయనకు మాజీ సర్పంచులు ఇందారం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లతో రాజీవ్ రహదారి మీదుగా ఆయన మండల కేంద్రానికి చేరుకున్నారు.

లక్ష్యసాధనకు ప్రణాళికతో ముందుకెళ్లాలి

నవతెలంగాణ-నస్పూర్

నిర్దేశిత లక్ష్యసాధనకు ప్రణాళికతో ముందుకు సాగాలని జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ సుభాని అన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా ఇన్‌చార్జి జీఎం టి శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఉపరితల గనిలో శ్రీరాంపూర్ ఏరియా ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ఏజెంట్లతో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు, బొగ్గు రవాణా, ఓబీ వెలికితీతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాలు సాధించడానికి తగిన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని, శ్రీరాంపూర్ ఉపరితల గనిలోని సీహెచ్‌పీ నుంచి మూడు రేకుల బొగ్గు రవాణా చేయుతకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న భూగర్భ, ఉపరితల గనులు వారి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని దానికి కావలసిన అన్ని ప్రణాళికలు వేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. అలాగే క్వారీలో బొగ్గు ఉత్పత్తి చేస్తున్న ప్రదేశాలను వ్యూ పాయింట్ నుంచి పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి, ఎస్ఆర్పీ-1, 3 గ్రూప్ ఏజెంట్ వెంకటేశ్వర రావు, ఆర్కే-5 గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, గని రక్షణాధికారి శ్రీనివాస్, సర్వే అధికారి సంపత్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలో మంగళవారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107వ జయంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ చేసిన సేవలు కొనియాడారు. 4 సార్లు దేశ ప్రధానిగా ఉండడం, 19 బ్యాంకులను జాతీయం చేయడం, తిరుగులేని మహిళగా పేరు తెచ్చుకోవడం జరిగిందన్నారు. ఉక్కు మహిళగా ఆమెను యావత్ భారత దేశం చెప్పుకోవడం గరీబ్ హటావ్, 20 సూత్రాల పథకం వివిధ గొప్ప గొప్ప సంస్కరణలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మైదం రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోలేటి స్వామి, ముత్యంపల్లి టౌన్ ప్రెసిడెంట్ దారవేణి రాజయ్య యాదవ్, కార్యదర్శి రేషవేణి ఓదెలు యాదవ్, యూత్ అధ్యక్షుడు మారం రాజ్ కుమార్, మండల నాయకులు ముత్యాల రాజమౌళి, మేరుగు శంకర్, సిరాజ్‌ఖాన్, తోగిటి రామ్మూర్తి, తోడేటి కృష్ణ, మారం సూరయ్య, బరిగెల చంద్రయ్య, కుర్మ నర్సయ్య పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకుల వేలంపై

కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల వైఖరి ప్రకటించాలి

నవతెలంగాణ-కాసిపేట



జన్నారంలో..

బొగ్గు బ్లాక్‌ల వేలం పాటపై కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల వైఖరి తెలపాలని, బొగ్గు బ్లాక్‌ల వేలం పాట రద్దుకై పోరాడుతారా లేకా బీజేపీ, మోడీ ప్రభుత్వానికి వంతపాడుతరా అని సీపీఐ(ఎం) నాయకులు ప్రశ్నించారు. మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మందమర్రి ఏరియాలోని కాసిపేట గనిపై బొగ్గు బ్లాక్‌ల వేలంను రద్దు చేయాలని, సింగరేణి సంస్థకే బ్లాక్‌లను కేటాయించాలని సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ మూడోసారి కేంద్రంలో అధికారంలో వచ్చిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో లక్షలాది ప్రజలకు ఉపాధి చూపెడుతూ ఆదుకుంటున్న సింగరేణి సంస్థను భవిష్యత్తులో ప్రభుత్వం చేతిలో లేకుండా చేయడం కోసం, ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులను బలవంతంగా ఇంటికి పంపించే కుట్రలో భాగంగా బొగ్గు బ్లాక్‌ల వేలం పాటను హైదరాబాదు నగరంలో నిర్వహించడం జరిగిందన్నారు. మంచిర్యాల జిల్లా శ్రావణ పల్లి బొగ్గు బ్లాక్‌ను కూడా వేలం పాటలో పెట్టారు. ఇప్పటికే సింగరేణిలో ఉన్న అనేక భూగర్భంలో మూసీ వేయడంతో వేలాది మంది కార్మికులు వారి కుటుంబాలు వారిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది ప్రజలు వీధుపాలుకావడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థ బతికి బట్ట కట్టాలంటే, ఎంతో ఆశతో వచ్చి ఉద్యోగాలు చేస్తున్న యువతకు ఉద్యోగాలుండాలన్న, నూతన బొగ్గు బ్లాక్లు సింగరేణి సంస్థకు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ ధరకు వస్తున్న బొగ్గుతో తయారవుతున్న కరెంటును ఇప్పుడు ప్రభుత్వాలు రైతులకు, పేదలకు ఉచితంగా కరెంటు ఇవ్వడం, చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి తక్కువ ధరకు కరెంటు సౌకర్యం కల్పించడం, లాండ్రీ షాపులు నడుపుకుంటున్న వారికి ఉచిత కరెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇవన్నీ పక్కన పెట్టి మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌లను ఆదాని, అంబానీలకు కట్టడబెట్టడం కోసమే వేలంపాట ప్రక్రియను చేపట్టిందని, ఇంత పెద్ద ప్రమాదం తెలంగాణ రాష్ట్రానికి పొంచి ఉన్నా పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు శ్రీధర్, పాల్గొన్నారు.



కాసిపేటలో..

తాండూర్ : తెలంగాణ రాష్ట్రంలో బొగ్గు బావుల ప్రయివేటీకరణను ఆపాలని, బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని సీపీఐ(ఎం) బెల్లంపల్లి ఏరియా కార్యదర్శి అశోక్ తెలిపారు. మంగళవారం మాలగురుజాల గ్రామపంచాయతీలో సంతకాల సేకరణ జరిపారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియా కార్యదర్శి అశోక్ ఏరియా కమిటీ సభ్యులు దేవదాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రాబోయే కాలంలో సింగరేణికి బొగ్గు బ్లాగులు లేక క్రమంగా మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్లను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కార్పొరేటర్లకు అనుకూలంగా వేలం పాట విధానం తీసుకువచ్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమాస బాపు, కోడి కిష్టయ్య గుమాస మనోహర్, డోంగ్రి లక్ష్మణ్ పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

జన్నారం : బొగ్గు బ్లాక్లను సింగరేణి సంస్థకే కేటాయించాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల నాయకులు ప్రజల నుంచి సంతకాలను సేకరించారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మంగళవారం మురిమడుగు గ్రామంలో కొండగొర్ల లింగన్న ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. రాష్ట్రానికి ఆయువుపట్టుగా ఉన్న సింగరేణి సంస్థను కాపాడుతూ ఆ సంస్థకే బొగ్గు బ్లాకులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పరిహారం చెల్లించి పనులు చేపట్టాలి

● హైవే రోడ్డు పనులను అడ్డుకున్న రైతులు

● నచ్చజెప్పే ప్రయత్నం చేసిన ఆర్డీఓ శ్రీనివాస రావు



నవతెలంగాణ-జైపూర్

హైవే రోడ్డు నిర్మాణంలో నష్టపోతున్న భూములకు సంబంధించిన నష్టపరిహారం చెల్లించకుండా నిర్మాణ పనులు ప్రారంభిస్తామంటే కుదురదని నర్సింగాపూర్(ఎస్) గ్రామానికి చెందిన బాధితులు తేల్చి చెప్పారు. నాగాపూర్-విజయవాడ మధ్య నిర్మించ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణపు పనులు ప్రారంభించుటకు వచ్చిన వాహనాలను అడ్డుకున్నారు. ఈ విషయమై స్థానిక తహసీల్దార్ వనజా రెడ్డితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్న మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాస రావు బాధితులను సముదాయించ ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఈ నెల 29 వరకు బాధిత రైతుల బ్యాంకు ఖాతాల్లో నష్టపరిహారం జమ చేయనున్నామని చెప్పినా రైతులు వినకపోగా ముందు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రికార్డుల్లో ఒకరు మొఖాపై మరొకరు ఉన్నటువంటి భూముల సమస్యలు పరిష్కరిస్తే తప్పా నష్టపోతున్న భూములను వదులుకోలేమని తెగేసి చెప్పారు. అంతర్గతంగా ఉన్నటువంటి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ కార్యాలయానికి వస్తే అక్కడున్న వ్యక్తులు కనీసం మిమ్మల్ని కలువకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ రికార్డుల్లో ఒకటి స్థానికంగా ఒకటి ఉన్నందున పరిహారం పొందడంలో తలెత్తె సమస్యలకు ముందుగా పరిష్కారం చూపించిన తర్వాత పనులు ప్రారంభించుకుంటే తమకు ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు.

రికార్డులు క్లియర్‌గా ఉన్నవారికి పరిహారం చెల్లించడంలో ఇబ్బంది లేదు : శ్రీనివాస రావు

రోడ్డు నిర్మాణంలో నష్టపోతున్న భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులు క్లియర్‌గా ఉంటే వెంటనే చెల్లింపులు పూర్తి చేస్తామని ఆర్డీఓ శ్రీనివాస రావు తెలిపారు. అంతా ఆన్‌లైన్ ప్రక్రియ కాబట్టి ఎక్కడ కూడా జాప్యం జరుగకుండా పరిహారం పంపిణీ పూర్తి చేస్తామని చెప్పిన ఆర్డీఓ పట్టాదార్ పాసుపుస్తకంతో పాటు బ్యాంకు ఖాతా, పాన్‌కార్డు అందజేసిన వెంటనే ఉన్నత అధికారుల ఆమోదం లభిస్తుందని అన్నారు..భూములు నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం చెల్లించే పరిహారం తీసుకున్న తదుపరి ఆర్ బిట్ రేషన్ ద్వార కలెక్టర్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకుంటే దాదాపుగా మార్కెట్ రేట్‌తో నష్టపరిహారం అందుతుందని వివరించారు. అప్పటికీ న్యాయం జరుగలేదు అనుకున్నప్పుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించే హక్కు మీకు ఉంటుందని తెలిపారు. ప్రస్తుతానికి రోడ్డు నిర్మాణానికి సంబంధించిన హద్దులు గుర్తించే విధంగా ట్రెంచ్ ఏర్పాటుకు సహకరించాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. పరిహారం చెల్లించాలని ఉన్నతాధికారులు ఒత్తిడి చేస్తుండగా క్లియర్‌గా ఉన్నవాళ్లకు పంపిణీ చేస్తున్నామని, రోజుకు రూ. 50 లక్షల చొప్పున బాధిత రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. శతవిధాల నచ్చజెప్పే ప్రయత్నించిన ఆర్డీఓ అక్కడి నుండి తిరిగి వెళ్లిపోయారు.

పంట కోత సమయంలో జాగ్రత్తలు పాటించాలి

● అదనపు కలెక్టర్ మోతిలాల్



నవతెలంగాణ-దండేపల్లి

పంట కోత సమయంలో తగు జాగ్రత్తలు పాటించి రైతులు అధిక దిగుబడి పొందాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ రైతులకు సూచించారు. మంగళవారం ద్వారక గ్రామంలోని రైతు వేదికలో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. వరి పంట పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాతనే కోయాలని కోత సమయంలో పంట కోత యంత్రం వేగం18 నుండి 20 ఆర్పీఎం మధ్య ఉండేలా చూసుకోవాలని అన్నారు. పంట కోసిన తర్వాత వడ్లు పొలం వద్దనే ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. అనంతరం జిల్ల వ్యవసాయ అధికారిని కల్పన మాట్లాడుతూ వరిలో పాటించవలసిన మెలకువలు నాన్యత ప్రమాణాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ సంధ్యారాణి, వ్యవసాయ సహాయ వ్యవసాయసంచాలకులు సురేఖ, మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్, అర్చన, అఖిల్, సృజన, శరణ్య, మౌనిక, శ్రీ కన్య పాల్గొన్నారు.

వేమనపల్లి : మండల కేంద్రంతో పాటు రాజారం గ్రామ శివారులో గల రైతులకు మంగళవారం మండల వ్యవసాయ అధికారి వీరన్న వరి కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. వరి కోసే యంత్రంలో 18 ఆర్పీఎం పెట్టి అదేవిధంగా బ్లోయర్‌ను ఆన్‌లో పెట్టి హార్వెస్ట్ చేయాలని సూచించారు. వరి కోయ్యలను కాలబెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం జరుగుతుందని అదేవిధంగా భూమిలోని పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాషియం, గంధకం లాంటివి ఆవిరైపోతాయని దాని వల్ల అపారమైన నష్టం జరుగుతుందని, అంతేకాకుండా భూమిలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు కూడా నశిస్తాయి తెలిపారు. అలా చేయకుండా వరి పంట కోసిన తర్వాత నీరు పెట్టి అందులో ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ పాస్పెట్, 10 నుండి 15 కిలోల యూరియా చల్లి మురగ పెట్టాలని ఆ తర్వాత దానిని కలియదున్నలని సూచించారు. ఈ విధంగా చేయడం వల్ల భూమిలో సేంద్రియ కర్బన పదార్థాల నిల్వలు పెరుగుతాయని ఇవి సూక్ష్మజీవులకు ఆహారంగా ఉపయోగపడతాయని సూచించారు. ఈ సూక్ష్మ జీవులు మొక్క తీసుకోలేని రూపంలో ఉన్న పోషకాలను మొక్కకు అవసరమయ్యే రూపంలోకి మారుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమనపల్లి క్లస్టరు ఏఈ ఓ రుక్సార్ సుల్తానా, రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

● గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

● డిపో ఎదుట నిరసన తెలిపిన సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-మంచిర్యాల

ఆర్టీసీ కార్మిక సంఘంపై ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కోరితూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల బస్ డిపో ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మిక సంఘంపై ఆంక్షలు విధించిందని, కార్మికులు ఎదురు తిరిగి మాట్లాడే అవకాశం లేకుండా చేసిందాన్నారు. దీనివల్ల డిపో మేనజర్‌తో పాటు పై అధికారి వరకు తమ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని పని గంటలు, పని వేళలను పెంచారని ఆరోపించారు. అద్దె బస్సుల ఎలక్ట్రానిక్ బస్సులు సంఖ్య మరింత పెరుగుతుందని, ఆర్టీసీ ఉద్యోగ, కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలియజేశారు. దశాబ్దాల పాటు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కు ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926 అని గుర్తు చేశారు. యూనియన్‌ల పై ఆంక్షలు విధించడం, కార్మికుల గొంతు నొక్కడం అత్యంత దుర్మార్గమైనధన్నారు. ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలను భాగస్వామ్యం చేసి కార్మికులపై జరుగుతున్న వేధింపులను ఆపి, ప్రజల అవసరాల మేరకు బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ నాయకులు నవీన్ కుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో సెలూన్ షాప్ దగ్ధం



నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జి సమీపంలో గల ఓ సెలూన్ షాప్ మంగళవారం షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. షాప్‌లోపల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు షాప్ యజమానికి సమాచారం అందించారు. షాప్ నిర్వాహకులు వచ్చి ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించడంతో అగ్ని మాపక అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. సుమారు రూ.3లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

రోడ్లు డ్రైన్ల నిర్మాణంలో నాణ్యత లోపం

నవతెలంగాణ-మందమర్రి



మున్సిపాలిటీలో నిర్మిస్తున్న రోడ్లు, డ్రైన్ల నిర్మాణంలో నాణ్యత లోపం కనిపిస్తుందని జనసేన పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి మాయ రమేష్ ఆరోపించారు. రోడ్లు డ్రైన్‌ల నిర్మాణంలో నాణ్యత లోపం ఉందని జనసేన పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి మాయ రమేష్, ఉమ్మడి జిల్లా నాయకులు అసది సురేష్, యాదగిరి ప్రసాద్, మహేందర్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా ఒర్రెగడ్డ ప్రాంతం జిల్లా పరిషత్ పాఠశాల నుండి రైల్వే స్టేషన్ రోడ్డు వరకు రూ రూ.7800000తో నిర్మిస్తున్న సీసీ రోడ్డులో గోదావరి ఇసుక బదులు వాగు ఇసుక వాడటంతో నాణ్యత లోపం కనిపిస్తుందని తెలిపారు. సమస్యపై కలెక్టర్ కుమార్ దీపక్, పంచాయతీ రాజ్ శాఖ వారికీ ఫిర్యాదు చేశారు. ప్రజాధనంతో చేపట్టిన పనులలో ప్రజలు భాగస్వామ్యమై నాణ్యతతో కూడిన పనులను ప్రజలు చేపించుకోవాలని అందుకోసం జనసేన పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

సర్వే ఫారంలో తప్పులు రాయకుండా చూడాలి

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఫారంలో ఎలాంటి తప్పులు లేకుండా రాయాలని సీపీఓ జీవరత్నం సూచించారు. మంగళవారం ఆయన పట్టణంలో పర్యటించి, సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక అధికారులకు, ఎన్యుమరేటర్‌లకు సూచనలు



చేశారు. ఫారం పూరించేటప్పుడు సదరు సిబ్బంది ఏ మాత్రం పొరపాట్లు జరుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చిన్నం సత్యం, కౌన్సిలర్ తొంటి శ్రీనివాస్, కమీషనర్ మనోహర్, ఎంపీడీఓ సునీత, ఎంపీఓ రత్నాకర్‌రావు, నాయకులు షబ్బీర్ పాషా, పానగంటి రాజేందర్ ఉన్నారు.

సమగ్ర సర్వేను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నార్నూర్

గాదిగూడ మండలంలోని సావరి, ఝరి గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి సమగ్ర సర్వేను మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి సునీల్‌ను సమగ్ర సర్వేలో తప్పు లేకుండా జాగ్రత్తగా అన్ని అంశాలను పొందుపరచాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి అపోహలు ఉండకుండా అడిగి పూర్తి వివరాలకు సేకరించాలన్నారు. అదేవిధంగా నార్నూర్ మండలంలోని తాడిహత్నూర్‌తో పాటు తదితర గ్రామాల్లో ఎంపీడీఓ జవహర్‌లాల్ సర్వే తీరును పరిశీలించారు. వారి వెంట ఎంపీఓ సాయి ప్రసాద్, మండల అధికారులు ఉన్నారు.



ఇందిరా గాంధీ సేవలు మరువలేనివి



నవతెలంగాణ-కడెం

దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంతో పాటు లింగాపూర్ గ్రామంలో ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు దుర్గ భవాని, పట్టణాధ్యక్షులు వాజీద్‌ఖాన్, నచ్చన్‌ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న, ఎలాగడప మాజీ సర్పంచ్ భూమేశ్వర్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపెల్లి రమేష్, బ్రహ్మాచారి, అబ్దుల్ రహీమ్, మహమ్మద్ సలీం, రమేష్, మల్లేష్, భూమరాజం, శంకర్, రియాజ్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్ : భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరా గాంధీ మహిళా సాధికారిత కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఆమె పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మావల మండలాధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, కోఆప్షన్ మెంబర్ రహీమ్‌ఖాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఎన్‌ఎస్‌యూఐ మండలాధ్యక్షులు గౌతమ్, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మావల మండల అసెంబ్లీ అధ్యక్షులు ఎంబడి బాలకృష్ణ, టౌన్ అధ్యక్షులు అలీమ్‌ఖాన్, సీనియర్ నాయకులు నలిమేల నవీన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, మహమ్మద్ ఇర్ఫాన్, ఖాన్ అభిబ్, రహీమ్, ఆఫ్సార్, జమీర్‌ఖాన్, కొరటి ప్రభాకర్, రెండ్ల రాజన్న, రావుల ప్రవీణ్, గాలిపెల్లి నాగన్న, అడెల్లు, వెంకటేష్, అఫ్రోజ్ ఖాన్, రాజేందర్, కిరణ్, అనిల్, సిర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్ : దేశంలో పేదరిక నిర్మూలనకు ఇందిరా గాంధీ కృషి చేశారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నాందేడపు చిన్ను అన్నారు. మాజీ ప్రధాన మంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలు అంబేద్కర్ చౌరస్తాలోని ఇందిరమ్మ కాంప్లెక్స్ వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు చిన్ను మాట్లాడారు. ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలనకై అనేక సంస్కరణలు తీసుకొచ్చారని వారి స్ఫూర్తితోనే ఈ రోజు దేశం అభివృద్ధి వైపు వెళుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ సోమ భీంరెడ్డి, ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, దేవరకోట దేవాలయ చైర్మెన్ శ్రీనివాస్, నిర్మల్ మండలాధ్యక్షులు కుంట వేణుగోపాల్, కౌన్సిలర్లు కత్తి నరేందర్, సైండ్ల శ్రీధర్, అజర్, అయ్యన్నగారి పోశెట్టి, కొంతం గణేష్, నాయకులు సబకలీమ్, మాజర్, సాకిపెల్లి సురేందర్, అర్షద్, నవీద్, శ్యామ్, శ్రీధర్, ఓడ్నం నరేందర్, గుల్లె రాజన్న పాల్గొన్నారు.



నిర్మల్‌రూరల్ : సోన్ మండలంలోని గంజాల్ గ్రామంలో మంగళవారం భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాన్ని టీపీసీసీ సంయుక్త కన్వీనర్ ఎంబడి రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉట్నూర్ : దేశంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదరిక నిర్మూలనకు కృషి చేసిన నాయకురాలు స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ అన్నారు. మంగళవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆత్రం సుగుణ నివాసంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ మొదటి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆమె దేశానికి అనేక సేవలు చేశారని గుర్తు చేశారు. జాతీయ ఆహార భద్రతను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్లారన్నారు. దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ఆమె ధీర వనిత అన్నారు. దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని కొనియాడారు. మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేశారని, ఆమె ఆశయ సాధన కోసం రాహుల్ గాంధీ ఇందిరా ఫెలోషిప్ సంస్థను ఏర్పాటు చేసి, మహిళలు రాజకీయాల్లో ఎదగటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సునిల్ జాదవ్, సుభాష్, విశాల్, రాజక్క పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

మండలంలోని హస్నాపూర్, ధర్మాజీపేట్ గ్రామంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దుప్పట్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రజలు ఇందిరా గాంధీ అడుగు జాడల్లో నడవాలని అన్నారు. పంపిణీ చేసిన దుప్పట్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్‌లు వర్తింపజేసిన వాటి పరిధిలో కొన్ని చికిత్సలే వస్తాయని, ఇతర చికిత్సలు ప్రయివేట్‌లో చేసుకున్న వారికి సీఎంఆర్‌ఎఫ్ నుంచి కొంత ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 52 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ ఇన్సురెన్స్ వచ్చిన అందరు వాటిని వినియోగించుకోలేకపోతున్నారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య శ్రీలు వచ్చిన వైద్యంలో కొన్ని చికిత్సలు వాటి పరిధిలో రావన్నారు. ప్రయివేట్ ఆస్పత్రుల్లో లక్షలు కట్టితేకానీ నయం కానీ రోగాలున్నాయన్నారు. లక్షల బిల్లులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా వేలు రావడంతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి దరఖాస్తులో పేదోడికి వైద్య సేవలు ఉచితంగా అందించాలని, అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తవిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుభాష్, రఘుపతి, రవి, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

ఫోన్ పోగొట్టుకుంటే సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో సంప్రదించి ఫిర్యాదు చేయాలని ఎస్పీ గౌస్ ఆలం సూచించారు. ఇటీవల మొబైల్ పోగొట్టుకున్న బాధితులకు మంగళవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో తిరిగి అప్పగించారు. జైనథ్ సర్కిల్ కార్యాలయ పరిధిలోని జైనథ్, బేల పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులలోని 24 మంది బాధితులు ఫోన్‌లు పోగొట్టుకున్నారు. ఈ 24 మొబైల్ ఫోన్‌లను సీఈఐఆర్ ద్వారా తిరిగి కనుగొని ఎస్పీ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తిరిగి అందించే విధంగా కార్యచరణలు అవలంబన చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.సురేందర్‌రావు, జైనథ్ సీఐ డి.సాయినాథ్, ఎస్సై డి.రాధిక, ఎఎస్ఐ సిరాజ్‌ఖాన్, సంజీవ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని చిచ్ధరి ఖానాపూర్ సబ్ సెంటర్ పరిధిలోని బోరింగ్‌గూడ, మారెగాం, తిప్పలలో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించామని అంకోలి డా.సర్ఫరాజ్ తెలిపారు. గర్భిణీలు ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.సాయి రామకృష్ణ, అంకోలి హెల్త్ సూపర్‌వైజర్ బొమ్మెత సుభాష్, ల్యాబ్ టెక్నీషియన్ సుష్మా, హెల్త్ అసిస్టెంట్స్ పవార్ ప్రేమ్‌సింగ్, రాథోడ్ నారాయణ, సత్యవతి, పవార్ శైలజ, ప్రవీణ్, మాజీ సర్పంచ్ కిషన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రారంభమైన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

- జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి అయిందని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను నంబర్ 9 నుంచి డిసెంబర్ 7 వరకు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు నుంచి తెలంగాణ సంస్కృతిక కళాకారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాలను అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. కళాకారులు ప్రభుత్వ పథకాలను వివరిస్తు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 15 మంది కళాకారులు రెండు టీంలుగా విడిపోయి, గ్రామపంచాయతీలు, వార్డులు, మున్సిపాటిల్లో ప్రభుత్వ పథకాలపై పాటల ద్వారా అవగాహన కల్పిస్తారన్నారు. అదే విధంగా ఈనెల 22న జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో రాష్ట్రస్థాయి నుంచి కల్చరల్ బృందం వచ్చి తమ ప్రదర్శన ఇవ్వనుందని వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు వాటిని సక్రమంగా వినియోగించేలా ప్రచార రథాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీవైఎస్‌ఓ వెంకటేశ్వర్లు, డీపీఆర్‌ఓ తిరుమల, టూరిజం అధికారి పార్థసాథి, రవీందర్, అశోక్, తెలంగాణ సాంస్కృతిక కళాకారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ల ధర్నా



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అధికారంలోకి రాక ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శశికాంత్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శశికాంత్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఎలాంటి చర్యలు లేవని, ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆందోళన బాట చేపట్టామన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు, ఏపీ తరహాలో ఆర్టీసీలో 25 శాతం పెన్షనర్లకు రాయితీ ప్రకటించాలని, వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు ఈ కుబేర్‌లో పెండింగ్ బిల్లులను క్లీయర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగన్మోహన్, గౌరవాధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, కోశాధికారి బాపురావ్, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం రూ.50వేల చొప్పున అందజేయడానికి జిల్లా కేంద్రానికి చెందిన వికలాంగులైన ఎల్.గోదావరి, షేక్ హుస్సేన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ మంగళవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి సుభాష్, కౌన్సిలర్లు మేడారం ప్రదీప్, సాదం అరవింద్ ఉన్నారు.

పిల్లర్ దశలోనే ఆగిన ఆస్పత్రి భవనం

- పట్టించుకోని పాలకులు



నవతెలంగాణ-ముధోల్

పేరుకే నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉంటామని మాటలు చెప్పె పాలకులు అభివృద్ధిని విస్మరిస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇదే కోవకు చెందిన ముధోల్ ఆస్పత్రి భవన నిర్మాణ పనులు సంవత్సరన్నర దాటిన పిల్లర్ దశలోనే ఆగిపోయినా పట్టించుకునే నాథుడు కరువయ్యాడని మండల ప్రజలు వాపోతున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలో 30 పడకల నూతన ఆస్పత్రి భవన నిర్మాణం కోసం ముధోల్‌లోని జాతీయ రహదారి ప్రక్కన ఆస్పత్రి నిర్మాణ పనులను గతంలో ప్రారంభించారు. ఈ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులను మొదట్లో చురుకుగా చేసి, పిల్లర్ దశకు రావడంతో పనులను నిలిపివేశారు. గత ప్రభుత్వం నిర్మాణ బిల్లులు చెల్లించకపోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులను ఆదిలోనే వదిలి పెట్టారు. అయితే సంవత్సరంన్నర దాటిన నియోజకవర్గం పాలకులు పట్టించుకోకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. దీంతో పాత ఆస్పత్రిలో కేవలం నామ మాత్రం వైద్య సేవలు అందుతున్నాయి. వైద్యులు ఉన్నప్పటికీ ఆస్పత్రిలో సకల సౌకర్యాలు లేకపోవడంతో ఆపరేషన్‌లు జరగటం లేదు. పలుమార్లు ముధోల్ నాయకులు, యువజన సంఘం సభ్యులు గ్రామస్తులు, ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని ఆందోళన చేసినప్పటికీ పాలకులకు మాత్రం స్పందించడం లేదన్న వాదనలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. గత ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆస్పత్రి నిర్మాణానికి ప్రయత్నించినప్పటికీ, అప్పట్లోనే ఎన్నికలు రావడంతో కాంట్రాక్టర్‌కు బిల్లు రాక ఆస్పత్రి నిర్మాణ పనులు నిలిచిపోయాయి. దీంతో వైద్యం అందని ద్రాక్షగా మారింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆస్పత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతాయని ఆశపడ్డ స్థానికులకు మాత్రం నిరాశ ఎదురవుతుంది. ఆస్పత్రి నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని బీజేపీ నాయకులు, పలువురు పత్రికా ముఖంగా కోరినప్పటికీ పాలకుల స్పందన మాత్రం కరువైందంటున్నారు. ప్రతి ఎన్నికల్లో ముధోల్ అభివృద్ధికి కట్టుబడి ఉంటాం. అంటూ, పలు సమావేశాల్లో కూడా పాలకులు, ముధోల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ప్రసంగిస్తున్న పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వంపై పాలకుల ఒత్తిడి సరైన రీతీలో లేకపోవడం వల్లే ఆస్పత్రి నిర్మాణ పనులు ఆగిపోయాయని ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ మాజీ ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, నారాయణరావు పటేల్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. అయితే ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు, ఒత్తిడి సక్రమంగా లేకపోవడం వల్లే ఆస్పత్రి నిర్మాణ పనులు జరగడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. అలాగే ముధోల్ నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే రామారావుపటేల్ ఉన్నారు. ఆస్పత్రి నిర్మాణ పనులను వెంటనే చేపట్టే విధంగా చూడాలని నాయకులు ఎమ్మెల్యే దృష్టికి కూడా తెచ్చారు. అయినా నిర్మాణం పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉంది. ముధోల్ మండల ప్రజలు మెరుగైన వైద్యం కోసం బైంసా, నిజామాబాద్, మహారాష్ట్రకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు. దీంతో ఆర్థికంగా నష్టపోతున్నామని, పేద ప్రజలు అంటున్నారు. ప్రజలు ఓటు వేసి గెలిపించిన నాయకులు గద్దెనెక్కిన తర్వాత సమస్యలను గాలికి వదిలేస్తున్నారని, ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఆస్పత్రి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి, మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించాలి

నవతెలంగాణ-కడెం

ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యాబోధనను చేస్తారని, ప్రభుత్వ బడుల్లోనే తమ పిల్లలను చేర్పించాలని ఎంఈఓ షేక్ హుస్సేన్ అన్నారు. మంగళవారం ఉదయం మండలంలోని పాండ్వాపూర్ తాండ గ్రామంలో ప్రయివేటు ఇంట్లో ప్రభుత్వ పాఠశాలను 30 మంది విద్యార్థులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాండ్వాపూర్ తండా, కాశిగూడ-2 గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రాజేష్ నాయక్ డీఈఓ దృష్టికి తీసుకువెళ్లగా జిల్లా అధికారి సోమవారం గ్రామాన్ని సందర్శించి, పాఠశాల ఏర్పాటు చేస్తానని హామీల మేరకు ఓం సాయి అనే రెగ్యులర్ టీచర్‌ను నియమించి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఓ ప్రయివేటు ఇంట్లో ప్రారంభించినట్టు తెలిపారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం రమేష్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సయ్య, రైతు అధ్యక్షులు రాజేందర్ నాయక్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



పోరు గ్రామాల్లో డప్పు చాటింపు

నవతెలంగాణ-కెరమెరి



జోడేఘాట్ అటవీ ప్రాంతంలో ఆవుపై దాడి చేసిన నేపథ్యంలో బుధవారం మండలంలోని జోడేఘాట్ పోరు గ్రామాల్లో అటవీ అధికారుల ఆధ్వర్యంలో డప్పు చాటింపు వేశారు. టోకెన్ మొవాడ్, బాబేఝరి గ్రామ పరిసరాల అడవుల్లో పులి సంచరిస్తుందని తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు ఒంటరిగా బయటికి రావొద్దన్నారు. పులికి హాని కలగించవద్దని చాటింపు చేశారు. పులి వలన హాని కలిగిన వారికి నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. పులి కనిపించిన వెంటనే పోలీస్ లేదా ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఇందులో బి.అంజయ్య పోలీస్ సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ

కుమురంభీం ఆసిఫాబాద్

బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

పురుగులమందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

నవతెలంగాణ-కౌటాల



పురుగులమందు తాగి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ముత్తంపేట్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై ఎస్.మధుకర్ తెలిపిన వివరాల ప్రకారం.. దుర్గం గోవింద్(75) శ్వాసకోస వ్యాధితో కొంత కాలంగా బాధపడుతున్నాడు. జీవితంపై విరక్తి చెంది సోమవారం రాత్రి పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం మంచిర్యాలకు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో చనిపోయాడు. మృతుడి కుమారుడు దుర్గం దేవాజి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మధూకర్ తెలిపారు.

ఆశ్రమోన్నత పాఠశాలను సందర్శించిన డీసీపీఓ



నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలోని ఆశ్రమోన్నత పాఠశాలను జిల్లా బాలల సంరక్షణ అధికారి(డీసీపీఓ) బుర్ల మహేష్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది, పాఠశాల పరిసరాలను పరిశీలించి, విద్యార్థుల ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. ఇటీవల జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఆహారం, నీటి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ వంటగది పరిశుభ్రతను పాటించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులు, పాఠశాల సిబ్బందితో వేరువేరుగా సమావేశమై గతంలో జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పాఠశాలలో ఎలాంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయో సిబ్బందిని, విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అధైర్య పడవద్దని మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, విద్యార్థులకు ఏమైనా సమస్యలుంటే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098కి ఫోన్ చేసి సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన పిల్లల వివరాలు గోప్యంగా ఉంచుతామని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి గురించి ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులను అడిగారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్ డోంగ్రే ప్రవీణ్ కుమార్, సూపర్‌వైజర్ పీతాంబర్, చైల్డ్ లైన్ బాలసదనం సిబ్బంది పాల్గొన్నారు.

ఖైరిగూడ ఓసీని సందర్శించిన డైరెక్టర్



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓసీని మంగళవారం ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.వెంకటేశ్వరరెడ్డి, బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ సందర్శించారు. బెల్లంపల్లి ఏరియాలో ఉత్పత్తి, ఉత్పాదకత, సివిల్ పనులపై సమీక్షించారు. క్వారీలోకి చేరుకొని బొగ్గు, ఓబీ వెలికితీతను పనులను పరిశీలించి పలు సూచనలు చేవారు. వెస్ట్ వ్యూ పాయింట్ నుండి ఖైరిగూడ ఓసీ పని స్థలాలు వీక్షించారు. ఓసీ నుండి డోర్లి-1కు వెళ్ళే డైవర్షన్ రోడ్డు, వంతెనలను పరిశీలించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలపై అధికారులు, సిబ్బందికి మార్గ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పీఓ ఎం.నరేందర్, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ ఉమాకాంత్, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, సివిల్ (ఎస్ఈ) బాషా, మేనేజర్ శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి



నవతెలంగాణ-కౌటాల

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగాలని ఎంఈఓ గావుడె హనుమంతు అన్నారు. మంగళవారం మండలంలోని ముత్తంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ కరాటేలో జాతీయ స్థాయిలో ఒకరికి గోల్డ్ మెడల్, ఒకరికి సిల్వర్ మెడల్ సాధించడంతో ఎంఈఓ గావుడె హనుమంతు విద్యార్థులతో పాటు కరాటే మాస్టర్ అంజన్నను అభినందించారు.

ఎస్సై విక్రమ్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-బెజ్జూర్



మండలంలో ఎస్సైగా విధులు నిర్వహించిన బి.విక్రమ్ సేవలు అభినందనీయమని ఆదివాసీ సంఘం నాయకులు సిడాం సకారం అన్నారు. మంగళవారం ఆదివాసీ భవన్‌లో బెజ్జూర్లు ఎస్సైగా పని చేసిన విక్రమ్ ఆసిఫాబాద్‌కు బదిలిగా ఆయనను శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాక్షించారు. మండలంలో అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ క్రీడాలలో యువకులను ప్రోత్సహిస్తూ అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, పెద్దల శంకర్, ఆత్రం బక్కయ్య, శ్రీహరి, తిరుపతి, వెంకట్‌రావు, తుకారాం, పుల్లయ్య, మహిళలు అమృత, పద్మ పాల్గొన్నారు.

నవోదయలో ప్రవేశానికి దరఖాస్తు గడువు పెంపు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యాసంవత్సరంలో 9, 11వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు గడువు తేదీని ఈ నెల 26 వరకు పెంచినట్లు విద్యాలయం ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పార్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ముందు నిర్ణయించిన ప్రకారం 19వ తేదీతోనే గడువు ముగిసిందనీ, నవోదయ విద్యాలయ సమితి దీనిని 26వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. ఇది చివరి గడువు తేది అని, మళ్లీ పొడిగించే అవకాశం ఉండనందున అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రజాపాలన విజయోత్సవాలు ప్రారంభం

- 19 రోజులపాటు కొనసాగుతున్న వేడుకలు
- జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రజా పాలన విజయోత్సవాలు జిల్లాలో ప్రారంభమయ్యాయి. మంగళవారం ప్రారంభమైన విజయోత్సవ వేడుకలు డిసెంబర్ 7వ తేదీ వరకు కొనసాగనున్నాయి. మొత్తం 19 రోజుల పాటు కొనసాగే వేడుకల్లో ప్రభుత్వం సంవత్సరంలో ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలు తెలంగాణ సాంస్కృతి సారధి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కలిగించనున్నారు.

ప్రభుత్వ లక్ష్యమిదే..

గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు సంవత్సరంలోనే అమలు చేశామని ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో విజయోత్సవాలు చేపట్టారు. దీనిలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి, గృహజ్యోతి, వంట గ్యాస్ రాయితీ, ఉద్యోగాల నియామకాలు, మహిళా శక్తి ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే జిల్లా వ్యాప్తంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమే లక్ష్యంగా విజయోత్సవాలు సాగనున్నాయి.

విజయోత్సవాలు కొనసాగే తీరు..

మంగళవారం ప్రారంభమైన విజయోత్సవాలు 19 రోజులపాటు 15 మండలాల్లో కొనసాగనున్నాయి. ఆయా మండల కేంద్రాలతో పాటు జిల్లా వ్యాప్తంగా 57 గ్రామాలు, రెండు మున్సిపాలిటీలలో సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించనుండగా, ఈనెల 23న జిల్లా కేంద్రంలో 80 మంది సాంస్కృతిక కళాకారులతో ప్రజా సంక్షేమ పథకాలపై విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్

జిల్లాలో ప్రారంభమైన ప్రజా పాలన విజయోత్సవాలను కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఆర్డీఓ లోకేశ్వర్ రావు, డీపీఆర్ఓ సంపత్, జిల్లా పరీక్షల సహాయ సంచాలకుడు ఉదయబాబు, జిల్లా వైద్యాధికారి సీతారాం నాయక్, కలెక్టరేట్ ఏఓ మధుకర్‌తో కలిసి ప్రారంభించారు. ప్రజాపాలనపై ప్రజలు అవగాహన కల్పించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వివరించారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-రెబ్బెన

మండల కేంద్రంలో భారతదేశ దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రెబ్బెన బస్ స్టాండ్ వద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బ్యాంక్‌ల జాతీయకరణ, గరీబీ హటావో నినాదంతో పేదల జీవితంలో వెలుగులు నింపే ప్రయత్నం, 1974లో తొలిసారి దేశంలో అణుపరీక్షలు జరిపించారని మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు లావుడ్య రమేష్, బ్లాక్ అధ్యక్షుడు దుర్గం దేవాజీ, మాజీ జడ్పీటీసీ సభ్యులు పల్లె ప్రకాష్ రావు, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మోడెం సుదర్శన్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు వనమల మురళీ, మాజీ ఎంపీటీసీ పెసరి మదునయ్య పాల్గొన్నారు.

వాంకిడి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ మాట్లాడుతూ మాజీ ప్రధానీ ఇందిరాగాంధీ చేసిన సేవలను మరువలేమని, ప్రతి ఒక్కరూ ఆమె అడుగుజాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీకాంత్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

చెక్‌పోస్టులో తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-వాంకిడి



రాష్ట్రంలో సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ అదనంగా ఇస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా ఏర్పాటు చేసిన రాష్ట్ర సరిహద్దు వద్ద వాహన తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అధికారులకు సూచించారు. మంగళవారం మండలంలోని రాష్ట్ర సరిహద్దు వద్ద జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ, పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. 24 గంటలు బదిలీల వారీగా విధులు నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రంలో సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఉన్నందున ఇతర రాష్ట్రాల నుండి తరలించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ చర్యను నిరోధించేందుకు అధికారులు విధులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా నుండి పత్తితో వెళ్లే వాహన పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని, అనుమతి లేని వాహనాలను సరిహద్దు దాటకుండా నియంత్రించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్, ఎస్సై ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలని టౌన్ సీఐ రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం పోలీసుస్టేషన్‌లో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ 18 ఏండ్లు పూర్తయ్యి లైసెన్స్ కలిగి ఉన్న వారే ఆటోలు నడుపాలని సూచించారు. డ్రైవర్లు తమ వాహనాలకు ఖచ్చితంగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, మద్యం తాగి వాహనాలను నడుపరాదన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకువెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని, అనుమానాస్పద వ్యక్తులు ఆటోలో ప్రయాణిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని పేపర్లు కలిగి ఉండి, ఇప్పటి వరకు ఎలాంటి ప్రమాదాలు చేయని ముగ్గురు డ్రైవర్లను ఈ సందర్భంగా పోలీసులు సన్మానించారు. స్థానిక బస్టాండ్ ఎదుట అనుమతులు లేకుండా కొనసాగిస్తున్న పండ్ల దుకాణాలను తొలగించాలని కోరుతూ ఆటో యూనియన్ నాయకులు సీఐ రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎస్ఐ దీకోండ రమేష్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

కంపెనీ సెక్రటరీ కోర్సుపై సెమినార్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు కంపెనీ సెక్రటరీ కోర్సుపై సెమినార్ నిర్వహించారు. దీనికి ద ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ అధికారి వి.శ్రీనివాస్, ఎం.ప్రవీణ్ కుమార్ హాజరై విద్యార్థులకు కంపెనీ సెక్రటరీ కోర్సుపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం వివిధ కంపెనీలు కార్యక్రమ నిర్వహణకు కంపెనీ సెక్రటరీలను నియమించుకుంటున్నాయని ప్రస్తుతం ఈ కోర్సు పూర్తి చేసిన వారికి ఉజ్వల అవకాశాలున్నాయని తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులైన వారు డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సులో చేరడం ద్వారా మంచి భవిష్యత్తు పొందవచ్చని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు కంపెనీ సెక్రటరీ కోర్సు ద్వారా ఎన్నో అవకాశాలను అందుకోవచ్చని సూచించారు. కళాశాలలోని కేరీయర్ గైడెన్స్ సెల్ ఇన్‌చార్జి డాక్టర్ డి.లక్ష్మీనూతన కోర్సుల గురించి ఆలోచించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డి జనార్దన్, అధ్యాపకులు ఎం.రాజేశ్వర్, డాక్టర్ దేవేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రం అనుమతి రద్దు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలో సయ్యద్ ముబారక్‌కు చెందిన మీసేవ కేంద్రం, ఆధార్ పీఈసీ కేంద్రం అనుమతులు రద్దు చేశామని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రంలో దరఖాస్తుదారులకు రసీదు ఇవ్వకపోవడం, సేవలు నిర్ణీత ధరలకు అదనంగా వసూలు చేయడం, ధరల పట్టికను ప్రదర్శనలో ఉంచకపోవడం, ఇతర నిబంధనలు ఉల్లంఘించడం కారణంగా సమగ్ర విచారణ జరిపి మీసేవ కేంద్రం, ఆధార్ పీఈసీ అనుమతులు రద్దు చేశామని తెలిపారు.

దశాబ్ది ఉత్సవాలతో ఐక్యత చాటాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈనెల 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని వాడవాడల ప్రతి గ్రామంలో నిర్వహించే దశాబ్ది ఉత్సవాలతో ముదిరాజుల ఐక్యత చాటాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు సేర్ల మురళీధర్ అన్నారు. జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహించి తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వాల్ పోస్టర్లను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏకు మార్చాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని, అలాగే మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3000 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు పులి సతీష్, ఉపాధ్యక్షులు బోండ్ల రాజేష్, ఏటకర్ల రవి, ప్రధాన కార్యదర్శి నెల్లి రవి, కార్యదర్శి నెల్లి నరేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ దయ్యాల సతీష్, నాయకులు పులి మురళి, బోండ్ల నరేష్, బోండ్ల శ్రీను పాల్గొన్నారు.



ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె నోటీస్ అందజేత



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రానున్న 15 రోజుల్లో తమ సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నట్టు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం నాయకులు హెచ్చరించారు. కలెక్టరేట్ ఏఓ మధుకర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా సర్వ శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్నామని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి తాము వరంగల్‌లో సమ్మె చేస్తున్న సందర్భంలో ప్రతిపక్షంలో ఉండి మద్దతు తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం సంవత్సరం పూర్తయి విజయోత్సవాలు జరుపుకుంటున్న తమ సమస్య పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. రానున్న 15 రోజుల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకుంటే ఏ క్షణంలోనైనా సమ్మెకు వెళ్లనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కొప్పుల మోహన్, కోశాధికారి బోయిని నగేష్, కార్యదర్శి దుర్గం సందీప్, సీసీఓ జిల్లా అధ్యక్షుడు అనూప్ కుమార్, ఎంఐఎస్ జిల్లా కోశాధికారి రాజ్ కుమార్, సీఆర్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, ఐఈఆర్పీ జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, డీపీఓ, ఎపీఓ సిబ్బంది మల్లేష్, అంబరావ్ పాల్గొన్నారు.

ఝురిలో పశువైద్య శిబిరం



నవతెలంగాణ-కెరమెరి

మండలంలోని ఝురి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డా. కే.సురేష్ హాజరై మాట్లాడారు. పశువులకు లింగనిర్ధారణ విర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించడంవల్ల ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని తెలిపారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరానికి హాజరైన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరానికి పశువులు 33, ఈదుకు రాని 22 దూడలకు నట్టల నివారణ మందులు 3 గెదేలకు కృత్రిమ గర్భధారణ, 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ డా.రామారావు రాథోడ్, వీఏ సుప్రియ, గోపాలమిత్ర, సూపర్‌వైజర్ రమేష్, పశు వైద్య సిబ్బంది, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

చట్ట సవరణకు ఆమోదం పట్ల హర్షం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

వయోధికుల పోషణ, సంరక్షణ చట్టం 2007-11 చట్ట సవరణకు కేంద్రం ఆమోదించడం పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ చట్టానికి సవరణ చేయాలని గతంలో ప్రధాని నరేంద్ర మోదీకి సుమారు నాలుగు లక్షల మంది పోస్టు కార్డులు పంపించిన ఫలితంగా ఈ చట్ట సవరణకు ఆవశ్యకత ఉందని గ్రహించి కార్యాచరణ ఆమోదానికి సుముఖత తెలిపినట్లు పేర్కొన్నారు.

వికలాంగుల కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల నియమావళి-2018, వికలాంగుల హక్కుల చట్టం-2016 అనుసరించి వికలాంగుల జిల్లా కమిటీ ఏర్పాటుకు అర్హులైన వికలాంగుల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నామని వికలాంగుల జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి కేటగిరిలో ప్రభుత్వ గుర్తించిన దివ్యాంగుల సమస్యలు, సేవలకు పని చేసే స్వచ్ఛంద సంస్థ నుండి ఎస్సీ లేదా ఎస్టీ నుండి ఒకరిని, మహిళ అభ్యర్థి ఒకరిని, మిగతా సభ్యులు ముగ్గురు ఉండాలని, రెండవ కేటగిరిలో వికలాంగుల సమస్యలపై అవగాహన, సేవా దృక్పథం ఉన్నవారు ఎస్సీ ఎస్టీ మహిళల నుండి ఒకరు, ఒక మహిళ అభ్యర్థి, మిగతా ముగ్గురు సభ్యులుండాలని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులను పరిశీలించి అర్హత గల దివ్యాంగులను జిల్లా కమిటీకి ఎంపిక చేస్తామన్నారు.

సీబీఎస్ఈ ఏర్పాటుకు కృషి చేయాలి



నవతెలంగాణ-రెబ్బెన

గోలేటి సింగరేణి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో సీబీఎస్ఈ ఏర్పాటుకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం రవీందర్, పుదరి సాయి కోరారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సింగరేణి యాజమాన్యం సహకరించాలన్నారు. కార్మిక, కార్మికేతర విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో పార్వతి సాయి, బాలు నాయక్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అంగారక చతుర్థి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడలో గల ఆలయంలో అంగరక చతుర్థి వేడుకలు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు ఓజ్జల శిరీష్ శర్మ, శ్రీనివాస్ శర్మ, నరేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి అష్టోత్తరాలు శతనామావలి, అభిషేకం, పుష్పార్చన, గణపతి ఉపనిషత్తుల, మంగళహారతి, మహా మంత్రపుష్పం చేపట్టారు. రాత్రి 8:28 నిమిషాలకి చంద్రోధయం అనంతరం భక్తులు ఉపవాస దీక్ష వదిలి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కోలిండియాకు ఎంపికవడం అభినందనీయం

నవతెలంగాణ-జైపూర్



ఇటీవల కొత్తగూడెంలో నిర్వహించిన సింగరేణి వ్యాప్త కల్చరల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి కోలిండియా పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని ఎస్టీపీపీ ఈడీ రాజశేఖర్ రావు అన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో కొత్తగూడెం ఏరియాలో నిర్వహించిన కల్చరల్ పోటీల్లో వేణుగానంలో ప్లాంట్ ఫోర్‌మెన్ రవీంద్ర కుమార్, కర్ణాటక సంగీతంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనిధి ప్రథమ బహుమతి సాధించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లలితకళలు మానవ హృదయానందానికి తోడ్పాటు అందిస్తాయని తెలిపారు. ప్రతి ఉద్యోగి ఏదో కళను ఒక అలవాటుగా చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కోలిండియా పోటీలకు ఎంపికైన ఉద్యోగులను ఎస్టీపీపీ అధికారులు, ఉద్యోగులు అభినందించారు.

ఫీజు బకాయిలు చెల్లించాలి

నవతెలంగాణ-మంచిర్యాల



పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు చెల్లించాలని నవతరం ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేసి ప్రస్తుత ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్‌లు పెంచాలని కోరారు. విద్యార్థుల జీవితాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని పేర్కొన్నారు. కళాశాలలు మూత పడే పరిస్థితి వచ్చిందని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. సమావేశంలో నీరటి రామ్ ప్రసాద్, ఆశిష్, తిరుపతి నగేష్ రాకేష్ పాల్గొన్నారు.

వరి కొయ్యలు కాల్చొద్దు కలియదున్నాలి



నవతెలంగాణ-జైపూర్

వరి కోతల అనంతరం మిగిలివున్న వరి కొయ్యలను కాల్చకుండా పంట పొలంలో కుళ్లింపజేయాలని భీమారం వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ సూచించారు. మంగళవారం రైతులతో సమావేశమైన ఆయన వరి కొయ్యలు కాల్చడం ద్వార కలిగే నష్టాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్, పోలంపల్లి శివారు రైతులు పాల్గొన్నారు..

వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీఠ

నవతెలంగాణ-జన్నారం

వ్యవసాయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం జన్నారంలోని రైతు వేదికలో రైతులతో వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ప్రభుత్వం ఇటీవల సన్నరకం వడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సంగీత, ఏఈఓలు త్రిసంధ్య, అక్రమ్, పాల్గొన్నారు.

వరి ధాన్యంలో దుమ్ము ధూలీ లేకుండా చూసుకోవాలి

- కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ శ్రీనివాస్



నవతెలంగాణ-జైపూర్

కొనుగోలు కేంద్రాలకు తరలించే వరి ధాన్యంలో దుమ్ము ధూలీ లేకుండా చూసుకోవాలని మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండల కేంద్రానికి వచ్చిన ఆయన స్థానిక తహసీల్దార్ వనజారెడ్డితో కలిసి గంగిపల్లి గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. హార్వేస్టర్‌తో వరి పంట కోస్తున్నప్పుడు ధాన్యంలో దుమ్ము ధూలీ రాకుండా ఉండేందుకు హార్వేస్టర్‌లో ఆర్పీఎం పెంచుకోవాలని తెలిపారు. ఫలితంగా నాణ్యమైన ధాన్యం తయారు కావడంతో పాటు అమ్మకానికి వీలుగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలిస్తున్నప్పుడు తప్పనిసరిగా 17 శాతం మించివుండకుండా చూసుకోవాలని తెలిపారు.

సర్వే పనులకు ప్రజలు సహకరించాలి



నవతెలంగాణ-తాండూర్

ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలని తహసీల్దార్ జోష్ణ కోరారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని స్టేషన్ ఏరియాలో ఇంటింటి సర్వే పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటి సర్వే గడువు తేది సమీపిస్తున్నందున ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. తలసరి ఆదాయం రాష్ట్ర ఆర్థిక సామాజిక స్థితిగతులను తెలుసుకోవడానికి సర్వే ఉపకరిస్తుందని తెలిపారు. అభివృద్ధి పథకాలు అమలు పరచడంలో సర్వే గణాంకాలు ఉపకరిస్తాయ న్నారు. వ్యక్తిగత ఆస్తులకు, సంపాదనకు ఎలాంటి ఆటంకం కలగదని తెలిపారు. సరైన పత్రాలు వివరాలు అందించి ప్రజలు సహకరించాలని కోరారు. సర్వే గడువు సమీపిస్తున్నందున ఎన్యూమరేటర్లు పనులను వేగవంతం చేయాలని తెలిపారు.

కంటి సమస్యకు వైద్యులను సంప్రదించాలి



నవతెలంగాణ-జైపూర్

కంటి చూపుతో పాటు ఇతర కంటి సమస్యలు ఎదురయినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని మంచిర్యాల పట్టణంలో గల కంతేశ్వర ఐకేర్ ఆస్పత్రి వైద్యులు సుకేష్ సూచించారు. మంగళవారం శివ్వారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరిక్ష శిభిరంలో రోగులను పరిక్షించారు. గ్రామానికి చెందిన 50 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 15 మందికి ఉచితంగా అద్దాలు అందజేశారు. మరో 5 మందికి కంటి ఆపరేషన్లు అవసరమవుతున్నట్లు తెలిపారు. వైద్య శిభిరం ఏర్పాటు చేసిన వైద్యులకు స్థానిక మాజీ సర్పంచ్ ఆవిడపు గణేష్ కృతజ్ఞతలు తెలిపారు..

నాణ్యమైన ధాన్యం తెచ్చి బోనస్ పొందండి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-హాజీపూర్



నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని కలెక్టర్ కుమార్ దీపక్ రైతులకు సూచించారు. మండలంలోని హాజిపూర్, కర్ణమామిడి, పడ్తనపల్లి, మిట్టపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంత ధాన్యం కేంద్రానికి వచ్చిందని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సన్నపు, దొడ్డు ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, దాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. దాన్యాన్ని తీసుకొని దాని తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. దాన్యం కుప్పలు తేమ వచ్చిన వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. దాన్యాన్ని పొల్లు, తలు, తప్ప లేకుండా ఉంచాలని రైతులకు సూచించారు. మిట్టపల్లి ,హాజీపూర్ కేంద్రంలో తూకం వేసే యంత్రాలు లేకపోవడంతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం హాజీపూర్ మండలంలోని కర్ణమామిడి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యం బస్తాలను స్వయంగా పరిశీలించారు. తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగవంతంగా కొనుగోలు చెయ్యాలని ఐకేపీ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. సన్నరకంకు మద్దతు ధరతోపాటు రూ .500 బోనస్ ఇస్తుందన్నారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని 17 శాతం తేమ మించకుండా కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ కిషన్, తహసీల్దార్ శ్రీనివాస్ రావుదేశ్పాండే పాల్గొన్నారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



నవతెలంగాణ-జన్నారం

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని రైతులకు పండించిన ప్రతి వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పీఏసీఎస్, డీసీఎంఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసి ఎంతో ఆసరాగా నిలిచిందన్నారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం ద్వారా నిర్వహించే కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. సన్న రకానికి రూ.500 బోనస్ చెల్లిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు, ముజాఫర్ అలీఖాన్, మేకల మాణిక్యం, చింతగూడ పీఏసీఎస్ చైర్మన్ నాసాని రాజన్న, పొన్కల్ పీఏసీఎస్ చైర్మన్ అల్లం రవి, పార్టీ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్ ఇసాక్, తహసీల్దార్ రాజా మనోహర్‌రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి సంగీత, ఏఈఓలు అక్రమ్, త్రిసంధ్య పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

నవతెలంగాణ-తాండూర్



మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107వ జయంతిని మంగళవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ల అర్పించారు. ఇందిరాగాంధీ అతి చిన్న వయసులో నాయకురాలుగా ఎదిగిమహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు మూచర్ల మల్లయ్య పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : పట్టణంలోని స్థానిక విశ్రాంతి భవనంలో మంగళవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం మాట్లాడుతూ హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకు విప్లవత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన భారతదేశపు మొదటి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న , అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్లా నాగభూషణం, మండల అధ్యక్షుడు పింగిలి రమేష్ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశాల వినతి



నవతెలంగాణ-జన్నారం

తమకు ఉద్యోగ భద్రతతో పాటు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు లీలా, లావణ్య కవిత మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వాలన్నారు. ప్రభుత్వం వేతనాలు చెల్లించడంలో జాప్యం చేస్తుందన్నారు. ప్రతి నెల వేతనాలు సక్రమంగా అందించాలని కోరారు. ఏఎన్ఎం జీఎన్ఎం పోస్టుల విషయంలో ఆశా కార్యకర్తలకే వెయిటేజ్ మార్కులు ఇవ్వాలన్నారు. ప్రతి ఆశా కార్యకర్తకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. విధుల్లో మృతి చెందిన వారికి ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

లంబాడాల జోలికి వస్తే ఊరుకోం : సంతోష్ నాయక్

నవతెలంగాణ-జన్నారం

వ్యవసాయం చేసుకుంటూ సాదాసీదాగా జీవనం సాగిస్తున్న లంబాడాల జోలికి వస్తే ఊరుకునేది లేదని లంబాడా హక్కుల జాగృతి మండల అధ్యక్షుడు బాణావత్ సంతోష్ నాయక్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామంలో అక్రమంగా అరెస్టు చేసిన లంబాడి గిరిజనులను బేసరత్తుగా విడుదల చేయాలన్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం రుద్రాల మండల లగచర్ల గ్రామం గిరిజన లంబాడిలు తరతరాలుగా సాగుచేసుకుంటున్న వ్యవసాయ భూములను ఫార్మా కంపెనీకి కట్టబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చూడటం హేయమైన చర్య అన్నారు. భూములు ఇవ్వమని ఆ గిరిజన లంబాడీలు అనడంతో రాత్రి వేళ విద్యుత్ తొలగించి కనీసం మహిళలను చూడకుండా రాత్రి వేళ విచక్షణ రహితంగా కొడుతూ వారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం సరైన పద్ధతి కాదన్నారు. సమావేశంలో లంబాడ హక్కుల జాగృతి మండల కార్యనిర్వక అధ్యక్షుడు దినేష్ నాయక్ ఉపాధ్యక్షుడు భూక్య సంతోష్, బాదావత్ రాజు, భరత్ నాయక్, బీవీఎస్ నాయక్ కైలాష్ పాల్గొన్నారు.



భక్తులకు ఇబ్బంది కలుగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తాం

- జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-జైపూర్

వేలాల గట్టు మల్లన్న గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు ఇబ్బంది కలుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఉదయం మొదటి సారి ప్రారంభమైన గట్టుమల్లన్న గుట్ట ప్రదక్షిణలో శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, జైపూర్ తహసీల్దార్ వనజా రెడ్డితె కలిసి పాల్గొన్నారు. చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరాం మహారాజ్ ఆధ్వర్యంలో మొదటి సారి గట్టుమల్లన్న గిరి ప్రదక్షిణ మొదలైంది. ప్రతి నెల ఆరుద్ర నక్షత్రం రోజున గట్టుమల్లన్న గిరి ప్రదక్షిణ కొనసాగుతున్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భక్తిశ్రద్ధల మధ్య ప్రదక్షిణ పూర్తయ్యే విధంగా పోలీసు బందో బస్తు ఏర్పాటు చేస్తామని ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. గట్టుమల్లన్న గిరి ప్రదక్షిణ మొదటి రోజు సుమారుగా వెయ్యి మంది భక్తులు హాజరైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, దేవాదాయ శాఖ ఈఓ రమేష్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి విద్యాసాగర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ పాల్గొన్నారు.

రైతులకు చట్టాలపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ-లక్షెట్టిపేట



మండలంలోని రైతులందరికీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఆర్ శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం సూరారం రైతు వేదికలో న్యాయ విజ్ఞాన సదస్సు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ కం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ మారంరెడ్డి అర్పిత, డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ సందాని, పాల్గొని రైతులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అత్యావసర సమయంలో టోల్ ఫ్రీ నెంబర్ 15100 నెంబర్‌కు న్యాయ సలహాలకు సంప్రదించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీకాంత్ పాల్గొన్నారు.

నిర్ణీత గడువులో మిథనాల్ ప్లాంట్ పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-జైపూర్

జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న మిథనాల్ ప్లాంట్ నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సింగరేణి జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎస్‌డీఎం సుభాని ఆదేశించారు. మంగళవారం జైపూర్ ఎస్టీపీపీని సందర్శించిన ఆయన ఇక్కడ ఏర్పాటు చేస్తున్న మిథనాల్ ప్లాంట్ నిర్మాణపు పనులను పర్యవేక్షించారు. అదే విధంగా పనుల పురోగతిని సమీక్షించిన ఆయన నిర్మాణ పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా హైడ్రోజన్ ప్లాంట్‌ను సందర్శించి హైడ్రోజన్ ఉత్పత్తి తీరును అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడీ ఎన్వీ రాజశేఖర్ రావు, జీఎం పీసీఎస్ శ్రీనివాసులు, ఏజీఎం ఈఅండ్‌ఎం మదన్మోహన్, డీజీఎం సివిల్ అజాజుల్లా ఖాన్, ఫారెస్ట్ మేనేజర్ చంద్రమణి, ఎస్వోటూ ఈడీ ప్రభాకర్ పాల్గొన్నారు.

సేవాలాల్ సేనా జిల్లా కమిటి ఎన్నిక

నవతెలంగాణ-జైపూర్

సేవాలాల్ సేనా జిల్లా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు గుగ్లోత్ మల్లేష్ నాయక్ తెలిపారు. మంగళవారం భీమారం మండలం భూర్గుపల్లిలో రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ నాయక్, ప్రధాన కార్యదర్శి అజ్మీరా తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో జిల్లా కమిటి ఎన్నికైనట్లు తెలిపారు. జిల్లా గౌరవ అధ్యక్షుడుగా భుక్య లక్మన్ నాయక్, కార్యనిర్వాహ అధ్యక్షులుగా దరావత్ శంకర్ నాయక్, అజ్మీరా రాజేష్ నాయక్, ప్రధాకార్యదర్శులుగా బాదావత్ రమేష్ నాయక్, రాష్ట్ర ప్రధాన క్యాదర్శులుగా బాదావత్ రమేష్ నాయక్, ధరావత్ రమేష్ నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులుగా భుక్య రమేష్ నాయక్, ఉపాధ్యక్షులుగా పాల్తీయా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా భుక్య లక్మన్, యూత్ కార్యదర్శిగా భుక్య తిరుపతి నాయక్ మండల గౌరవ అధ్యక్షులుగా దరావత్ రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ రాజు నాయక్, మండల రైతు సేవా అధ్యక్షులుగా ధరావత్ అశోక్ నాయక్ ఎన్నికైనట్లు తెలిపారు.. నూతనంగా ఎన్నికైన నాయకులకు రాష్ట్ర బాధ్యలు పదవీ బాధ్యలు అప్పగిస్తూ శుభాకాంక్షలు తెలిపారు..

సహకార వారోత్సవాల జెండా ఆవిష్కరించిన కోదండరామ్

నవతెలంగాణ-జైపూర్

71వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ఏడు రంగుల జెండా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర గొర్రెమేకల వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా పశు సంవర్ధక ఖాఖ అధికారి ఈర్ల శంకరయ్య, రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు సందనవేణి మహేంద్రనాథ్ యాదవ్, వన్ హస్పటల్ ఎండీ డాక్టర్ మహేష్, రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము అశోక్ యాదవ్‌తో కలిసి యాదవ మహిళలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీగా మొట్టమొదటి సారిగా ఇందారం నుండి భీమారం మీదుగా తన స్వంత గ్రామానికి వెలుతున్న సంధర్భంగా ఇందారం గ్రామానికి చెందిన అరికె సంతోష్ యాదవ్ శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మందమర్రి



డ్రంకెన్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 17న కాగజ్‌నగర్ పటేల్ గార్డెన్స్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మందమర్రి ఆదర్శ పాఠశాల విద్యార్థులు పలు పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీం తెలిపారు. పతకాలు సాధించిన జ్ఞానిక 6వ తరగతి సిల్వర్, శ్రేష్ఠ 9వ తరగతి సిల్వర్, కార్తికేయన్ 9వ తరగతి బ్రాంజ్, మణిదీప్ 9వ తరగతి బ్రాంజ్ మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను, కరాటే మాస్టర్ రంగు శ్రీనివాస్‌ను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

కార్మికుల కృషితోనే డిపో అభివృద్ధి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



కార్మికుల కృషితోనే డిపో ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ విశ్వనాథ్ అన్నారు. డిపోలో నూతనంగా నియమితులైన ఉద్యోగుల సంక్షేమ మండలి సభ్యులు లక్ష్మణ్, అశోక్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపో ఆర్థిక అభివృద్ధి కార్మికులతోనే సాధ్యమవుతుందన్నారు. అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. డిపో అభివృద్ధిలో సంక్షేమ మండలి సభ్యుల పాత్ర ఎక్కువగా ఉంటుందని ఆ దిశగా నిరంతరం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్‌చార్జి సరియ, మెకానికల్ ఇన్‌చార్జి ఉదయ్, అకౌంటెంట్ శామ్యూల్, హెడ్ కానిస్టేబుల్ వెంకట్‌రాజం, మాజీ సభ్యుడు శ్రావణ్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

- సీపీఐ(ఎం) ఏరియా కమిటీ కార్యదర్శి రాఘవులు

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



ఈనెల 28, 29 జరగబోయే మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి లంక రాఘవులు కోరారు. మావల గ్రామంలో మంగళవారం జీబుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28, 29న జరగబోయే మహాసభల సందర్భంగా మావల నుండి జీబు జాత ప్రారంభించామన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని తంతోలి, అంకోలి, లోకారి, పిప్పల్‌ధరి, లోహార, ఖండాల గ్రామాలలో జీబు జాత ప్రచారం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ మండల నాయకులు నెల్ల స్వామి, కే.ఆశన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రయివేట్ డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదలపై ఇచ్చిన హామీ నెరవేర్చనందుకు నిరసనగా ప్రయివేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఇచ్చిన పిలుపుమేరకు జిల్లాలో డిగ్రీ కళాశాలలు బంద్ పాటించాయి. ఈ సందర్భంగా కళాశాలల సంఘం నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి స్కాలర్‌షిప్ పెండింగ్‌లో ఉండడంతో కళాశాలలు కొనసాగించడం ఇబ్బందిగా మారిందన్నారు. ప్రభుత్వాలపై నమ్మకంతో కళాశాలలు కొనసాగిస్తున్నప్పటికీ బకాయిల విడుదలపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. బకాయిల విడుదల ప్రభుత్వం ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలని కోరారు. వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి స్పందన వచ్చేవరకు బంద్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సిబ్బంది రవీందర్ పాల్గొన్నారు.

రక్తదానానికి యువత ముందుకు రావాలి

- మెగా రక్తదాన శిబిరంలో కలెక్టర్ రాజర్షిషా

నవతెలంగాణ-నార్నూర్



రక్తదానం చేయడం కోసం యువత ముందుకు రావాలనీ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం గాదిగూడ మండలంలోని ఝరి పీహెచ్‌సీలో యువత ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ యువత రక్త దానం చేయడం అభినందనీయమని, రక్తదానం చేయడంలో ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. రక్త హీనతతో బాధపడుతున్న వారికీ సాయం చేసినట్టు అవుతుందన్నారు. రక్తదాన శిబిరంలో అదనపు కలెక్టర్ యువరాజ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డీఎంహెచ్‌ఓ రాథోడ్ నరేందర్, జిల్లా సార్మేడి దుర్గు పటేల్, సార్మేడి మండడీ దౌలత్ రావ్, జంగు బాయి ఆలయ చైర్మన్ కొడప జాకు, నాయకులు మేస్రం శేఖర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగోరావ్, మాజీ ఎంపీపీ చంద్రకళ రాజేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ యోగేష్, ఊర్వతే రూపుదేవ్, మడావి రూపుదేవ్, మేస్రం సోము పటేల్, సీనియర్ నాయకులు యునుస్ అక్బాని, పంచాయతీ కార్యదర్శి సునీల్ పాల్గొన్నారు.

చించోలి వద్ద రోడ్డు ప్రమాదం



నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని చించోలి వద్ద బోథ్‌కి వెళ్ళే రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మంగళవారం మహారాష్ట్రకు చెందిన మడ్ కొల్లారి గ్రామం నుండి పత్తి ఎరడానికి వచ్చిన లేబర్స్ కనుగుట్ట గ్రామానికి వచ్చిన లెబర్స్ ఆటో సైలెన్సర్ చెడిపోయింది. దీంతో బాగు చేయించుకోవడానికి ఇచ్చోడ వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈసంఘటన చోటు చేసుకుంది. ముందున్న లారీ బ్రేక్ వేయడంతో ఆటో డ్రైవర్ బ్రేక్ వేయబోతే బ్రేక్ పడలేదు. కుడి పక్కకు ఆటో తిప్పడంతో బోథ్ నుండి వచ్చే లారీ ఆటోను వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న డ్రైవర్ ప్రవీణ్, గణేష్, శివశంకర్, దిలీప్, శివ, విలాస్‌లకు గాయాలయ్యాయి. వీరిని బోథ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మరికొందరిని ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు తెలుసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేస్తున్నట్టు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

ఉక్కు మహిళగా పేరు పొందిన ఇందిరాగాంధీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఉక్కు మహిళగా పేరు పొందారని, భారతదేశాన్ని సూపర్ పవర్‌గా తీర్చిదిద్దాలనే గొప్ప సంకల్పంతో దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి అందించిన సేవలను, కుటుంబ త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, జాఫర్ అహ్మద్, నాయకులున్నారు.

ఖానాపూర్ : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 117వ జయంతి వేడుకలను ఖానాపూర్ మండల్ బాధనకుర్తి చింతలపెట్ గ్రామంలో నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు శౌకత్ పాషా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడర్ల గంగా నరసయ్య, సీనియర్ నాయకులు శ్రీనివాస్, షేక్ షమీ, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ అమీర్, షేక్ జియా పాల్గొన్నారు.

రూరల్ ఎస్ఐగా బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్



కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐగా కె.సందీప్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన మహేందర్ ఈజ్‌గాం పోలీసు స్టేషన్‌కు బదిలీ కాగా ఆసిఫాబాద్ ఎస్పీ కార్యాలయంలో అటాచ్డ్‌గా ఉన్న కె.సందీప్‌ను రూరల్ ఎస్ఐగా బదిలీ చేశారు.

వారోత్సవాల్లో ఇందిరాగాంధీ జయంతి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో 6వ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు, మెహంది నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.భారతి, బి.స్వప్న, సులోచన, అంబికా, స్వాతి, లైబ్రేరియన్స్ సదానందం, ప్రవీణ, స్వర్ణలత, సతీదేవి, వెంకటరమణ, స్వీపర్ సలీం, రామయ్య, గోపి పాఠకులు పాల్గొన్నారు.

పూర్తవుతున్న ఆదిలాబాద్ ఆర్మూర్ రైల్వేలైన్ సర్వే

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ ప్రజల చిరకాల వంచ అయిన ఆదిలాబాద్ టూ ఆర్మూర్ వయా నిర్మల్ రైల్వేలైన్ పనులకు సంబంధించి సర్వే పూర్తి అవుతుందని, జనవరి నాటికల్ల రిపోర్టును కేంద్రానికి అందించడం జరుగుతుందని ఎంపీ గోడం నగేష్ అన్నారు. ఇటీవల నాందేడ్ డివిజన్ రైల్వే సలహా మండలి సభ్యునికిగా నియమకమైన ఉష్కం రఘుపతి మంగళవారం ఎంపీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంపీ నివాసంలో కలిసి శాలువతో సత్కరించి సభ్యుడిగా నియమించడంలో కీలకంగా వ్యవహరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ కూడా రైల్వే సలహా మండలి సభ్యుడు రఘుపతిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ ఆదిలాబాద్‌కు కేంద్రం నుంచి పూర్తి సహకారం, నిధులు తీసుకువచ్చేలా స్థానిక ఎమ్మెల్యేతో కలిసి కృషి చేస్తామన్నారు. ఆదిలాబాద్ టూ ఆర్మూర్ రైల్వే లైన్‌తో పాటు 2017లో మంజూరైన పిట్‌లైన్ జనవరి, మార్చిలోగా పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. అదే విధంగా ఆదిలాబాద్ టూ గడ్‌చందుర్, ముత్కేడ్ నుంచి పిప్పల్ కోటి వరకు డబుల్ లైన్ సర్వే కొనసాగుతుందన్నారు. వీటిని త్వరతగతిన పూర్తి చేసేలా కృషి చేస్తామన్నారు. రైల్వే ప్రయాణికులతో పాటు స్టేషన్‌లో నాణ్యమైన సేవలు అందించేల సలహాల మండలి సభ్యులు కీలకంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు దారట్ల జీవన్, రాష్ట్రపాల్, విఠల్ ఉన్నారు.

మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఉట్నూర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార పోస్టర్లను ప్రిన్సిపాల్ టి.ప్రతాప్ సింగ్ ఆవిష్కరించారు. విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం తెలంగాణ నార్కోటిక్ బ్యూరోను ప్రారంభించి యువతను డ్రగ్స్ మహమ్మారి నుండి కాపాడాలని సంకల్పించిందన్నారు. మాస్టర్ ట్రైనర్స్ ఎం.నర్సింగ రావు, రవిందర్ డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే అనర్థలు, మానసిక దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకోవడం చూస్తే వెంటనే 1908 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సాయి ప్రసాద్, పీడీ అనిత, రాణి, ముజీబ్, రాజశేఖర్, కరుణాకర్, శ్రీకాంత్, రాజ్కుమార్, డా.కిషన్, డా.శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి శిబిరానికి స్పందన

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ ఆస్పత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ శిబిరంలో 28 మందికి పరీక్షలు నిర్వహించగా, ఇందులో 11 మంది ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి బెల్లంపల్లి లయన్స్ క్లబ్ సహకారంతో ఆపరేషన్లు చేయించనున్నట్లు సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో అప్తామలజిస్ట్ శ్రీనాథ్, క్యాంప్ ఇన్‌ఛార్జి గోపి పాల్గొన్నారు.

వరి ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాలి

నవతెలంగాణ-ఖానాపూర్

ప్రభుత్వం వరి ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జే రాజు, డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ శివరాజ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం వరి ధ్యానం కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.5428 ఇవ్వాలన్నారు. కటింగ్ చేసే రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే వరి కొనుగోలు చాలా కేంద్రాల్లో మొదలు కాలేదని, కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతుల నుండి హమాలీ చార్జీల వాసులను ఆపాలని, సన్న రకంతో పాటు దొడ్డు రకం ధాన్యానికి బోనస్ రూ.500 ఇవ్వాలని, కొనుగోలు జరిగిన 48 గంటలలోపు రైతుకు డబ్బులు అందించాలని, తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు జార్ఖండ్, ఒడిశాలలో క్వింటల్‌కు రూ.3100 ఇస్తున్నప్పుడు తెలంగాణ రైతులకు ఎందుకు ఇవ్వారనీ ప్రశ్నించారు. ప్రొఫెసర్ స్వామినాథన్ కూడా సిఫార్సులు అమలును వక్రకరిస్తూ రైతాంగాన్ని దేశ ప్రజలను దగా చేస్తున్నారని మండిపడ్డారు. రైతంగానికి గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు గోపి, నరసయ్య, దుర్గం లింగన్న, గోనే స్వామి, కొడుదుల రాజేశ్వర్, గుజ్జుల గజ్జన్న, గూట్ల ప్రసాద్, ఆకుల సత్తన్న, మద్దినేని చిన్న రాజన్న పాల్గొన్నారు.

గరం కోట్లు ఇస్తారా ఇవ్వరా..?



నవతెలంగాణ-నస్పూర్

శీతకాలంలో ప్రతి సంవత్సరం కార్మికులకు ఇచ్చే గరం కోట్లు ఇప్పటివరకు ఇవ్వలేదని, యాజమాన్యం అసలు ఇస్తుందో లేదోనని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నారు. ఏరియా అధ్యక్షుడు గుల్ల బాలాజీ ఆధ్వర్యంలో పలుగనులలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమంపై శ్రద్ధ చూపుతామన్న అధికారులు, హెల్మెట్ ధరించకుంటే డ్యూటీకి అనుమతించమని చెప్పే అధికారులు, చూపకపోవడంతో కార్మికులు మండిపడుతున్నారన్నారు. కార్మికుల తప్పిదం ఉంటే ఎత్తిచూపే అధికారులు, వారి తప్పిదానికి నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని విమర్శించారు. సర్ఫేస్‌లో పనిచేసే ప్రతి కార్మికుడు, సెక్యూరిటీ సిబ్బందికి కూడా గరం కోట్లు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, కోశాధికారి కస్తూరి చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ తోడే సుధాకర్, ఆర్గనైజర్ సాయిల శ్రీనివాస్, మెల్లం శ్రీధర్ పాల్గొన్నారు.

పాఠశాలలో ప్రజాపాలన విజయోత్సవ ఉత్సవాలు

నవతెలంగాణ-నిర్మల్ రూరల్



నిర్మల్ మండలం ముజ్గి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రజా పాలన విజయోత్సవ ఉత్సవాలు నిర్వహించారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజన వసతుల గురించి డీఆర్డీఓ విజయలక్ష్మి అడిగి తెలుసుకున్నారు. ఇందులో ఆయా శాఖల అధికారులు, కళాకారుల బృందం, అధ్యాపకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన అడిషనల్ డీఎంహెచ్‌ఓ



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మనోహర్ తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలను, పలు రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు జరిగే విధంగా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి భీంరావు, హెచ్‌ఈఓ సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

రోడ్డు సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-నార్నూర్

గాదిగూడ మండలంలోని కుండి సెక్‌గూడ గ్రామ రోడ్డు సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి కుమ్ర భీంరావ్ అన్నారు. మంగళవారం ఝరి సీహెచ్‌సీలో మేగా రక్తదాన శిబిరానికి వచ్చిన కలెక్టర్ రాజర్షి షాకు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి తారు రోడ్డుతో పాటు అంతర్గత రోడ్డు వేయాలని కోరారు. గ్రామంలో ఉన్న వివిధ సమస్యలను వివరించారు. ఆయనతో పాటు గ్రామ పటేల్ సిడాం పరశురామ్ ఉన్నారు.

టీఎన్జీఓఎస్‌కు ఆరోగ్యశాఖ ఉద్యోగుల వినతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ప్రమోషన్లలో స్పెషల్ కేటగిరీ వాళ్లకు ప్రాధ్యానత ఇవ్వడంతో తీవ్రంగా నష్టపోతున్నామని వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు అన్నారు. మంగళవారం టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్‌కు ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. కేవలం ట్రాన్స్‌ఫర్లకు మాత్రమే స్పెషల్ కేటగిరీలు వర్తిస్తుందని, కానీ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో మాత్రం అలా జరగడంలేదని వాపోయారు. దీంతో అర్హులకు ప్రమోషన్ రాక తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి సీనియార్టీ ఉన్న ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. టీఎన్జీఓ సెంట్రల్ యూనియన్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ డిపార్ట్‌మెంట్ కార్యాలయ సూపరింటెండెంట్ గుజరాత్ గోపి, నాగరాణి, మజీద్, గంగారెడ్డి, కిరణ్, మహమూద్, చైతన్య, ఇంద్రవేని, రాజు, సందీప్, అక్షయ్ పాల్గొన్నారు.

మూడురోజుల పాటు స్పోర్ట్స్ క్యాంప్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఈనెల 26, 27, 28 తేదీలలో స్టేడియంలో స్పోర్ట్స్ క్యాంప్ నిర్వహించబడుతుందని మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు బండారి సతీష్ తెలిపారు. మంగళవారం క్యాంప్‌కు సంబంధించిన పోస్టర్లను పట్టణంలో ఆవిష్కరించారు. పట్టణంలోని అన్ని ప్రయివేట్ స్కూల్స్ పిల్లలు ఈ స్పోర్ట్స్‌లో పాల్గొనాలని కోరారు. పిల్లలు చదువుతో పాటు స్పోర్ట్స్‌లో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో మాస్టర్ మైండ్ స్కూల్ డైరెక్టర్ సాయిని రవికుమార్, ప్రిన్సిపాల్ వసీం, పీఈటీ కళ్యాణ్, సురేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



క్రీడాకారులు ప్రతిభతో జాతీయ స్థాయిలో రాణించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

క్రీడాకారులు మంచి ప్రతిభ కనబర్చి జోనల్, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని రైల్వే బోర్డు సలహా మండలి సభ్యుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఉష్కం రఘుపతి అన్నారు. ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో అండర్ 17 క్రికెట్ జిల్లా జట్టు ఎంపిక పోటీలను స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకోని క్రికెట్ ఆడి ప్రారంభించారు. ఆదిలాబాద్ నుంచి హిమతేజ రంజి ట్రోఫీలో రాణిస్తున్నారని ఉష్కం రఘుపతి తెలిపారు. జిల్లాలో క్రీడాకారులకు కొదవ లేదని, తమ ప్రతిభతో జాతీయ స్థాయి వరకు రాణిస్తు జిల్లాకు పేరు తెవాలన్నారు. క్రీడాకారులకు అవసరమైన సహకారం అందించడానికి తను సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన క్రీడాల అభివృద్ధి అధికారి పార్థసారథి, ఎస్జీఎఫ్ కార్యదర్శి కాంతారావ్, పేటా సంఘం నాయకులు ఎన్.స్వామి, కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాష్ట్రపాల్ పాల్గొన్నారు.

కేజీబీవీలో ఆరోగ్య పాఠశాల

నవతెలంగాణ-నేరడిగొండ

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ రజిత, హెచ్‌ఈఓ పవర్ రవీందర్, హెచ్‌ఏ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయురాలు జయశ్రీ, హాస్టల్ ఏఎన్ఎం నాగలక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.



వినియోగదారులను మోసం చేస్తే చర్యలు

నవతెలంగాణ-నిర్మల్ టౌన్

బియ్యం దుకాణదారులు వినియోగదారులను మోసం చేస్తే కేసులు నమోదు చేస్తామని వాణిజ్య పన్నుల శాఖ అధికారి గోదావరి హెచ్చరించారు. సోమవారం నిర్మల్ పట్టణంలోని పలు బియ్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని ఒక బియ్యం దుకాణ యజమాని బియ్యం బస్తాపై 26 కిలోలుండగా 25 కిలోల బస్తా విక్రయిస్తూ తూకంలో వినియోగదారులను మోసం చేస్తున్నారన్న ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-తలమడుగు



మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన పులనేని గంగయ్య కుమారుడు చరణ్ క్యాన్సర్ వ్యాధితో చనిపోయాడు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియలలో పాల్గొని కుటుంబాన్ని ఓదార్చారు. ఆయనతో పాటు మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ తిరుపతి, వెంకట్ యాదవ్, దుస నర్సింలు, లచ్చన్న, శ్రీను యాదవ్, రావుల నారాయణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులున్నారు.

అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

నవతెలంగాణ-కడెం



అమరుల ఆశలను ముందుకు తీసుకెళ్లాలని న్యూ డెమోక్రసీ నాయకులు రాజు అన్నారు. మంగళవారం మండలంలోని అంబారిపేట్ గ్రామంలో కట్ల గంగన్న వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కట్ల గంగన్న ప్రజాపంథ పార్టీలో చేసిన సేవలు మరువలేనివని తన చివరి శ్వాస వరకు పార్టీ ఆశయాల సాధన కోసమే పని చేశారన్నారు. కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సునారికారి రాజేష్, రైతు కూలీ సంఘం అధ్యక్షులు లింగన్న, గంగన్న కుమారులు కట్ల రాజన్న, వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ కట్ల సింధుజ సాగర్, ముత్తినేని తిరుపతి, మిల్కురి సత్తన్న, కాశెట్టి రాజన్న, పాలకుర్తి మోహన్, చిన్న రాజం, రెంకల మల్లేష్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి

- నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా వ్యాప్తంగా పూర్తిగా అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. మంగళవారం పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మండలాల వారిగా పోలీసు సిబ్బంది గ్రామాలను సందర్శిస్తూ, ప్రజలను మాదకద్రవ్యాల ద్వారా, మత్తు పదార్థాల ద్వారా కలిగే నష్టాన్ని వివరించి చైతన్యపరచాలని సూచించారు. ముఖ్యంగా గంజాయి లాంటి వాటిని ప్రజలు వినియోగించకుండా, పండించకుండా వాటి ద్వారా కలిగే అనర్థాలను, ప్రభుత్వ పథకాలను నష్టపోయే విధంగా ఉంటాయని తెలియజేయాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండటానికి కళాశాల, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. కేసుల దర్యాప్తులో నేరస్తులకు శిక్షలు పడే విధంగా విచారణ చేపట్టి చార్జిషీట్లను కోర్టులలో పొందుపరచాలని తెలిపారు. అదేవిధంగా గ్రామాలను సందర్శించినప్పుడు ప్రజలలో ప్రస్తుత సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న నవీన పద్ధతులపై, 1930 సైబర్ టోల్‌ఫ్రీ నెంబర్ ఉపయోగంపై, బాధితులు నష్టపోయిన వెంటనే గోల్డెన్ పవర్ సమయంలో ఫిర్యాదు చేయాలని తెలియజేయాలన్నారు.

పోలీసులు చాకచక్యంగా వ్యవహరించాలి...

అదేవిధంగా సైబర్ క్రైమ్ ద్వారా నగదు నష్టపోయిన బాధితులకు కోర్టు ద్వారా తిరిగి అందించడం జరిగిందని తెలిపారు. కోర్టులో నేరస్థులకు శిక్షలు పడి బాధితులకు న్యాయం చేసే విధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన 16 మంది కోర్టు డ్యూటీ అధికారులకు, డీసీఆర్‌బీ సిబ్బందికి ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతి అందించి ప్రోత్సహించారు. ఈ సంవత్సరం కోర్టు ద్వారా విధించబడిన శిక్షణలో ప్రధాన పాత్ర పోషించిన సిబ్బందికి అందజేయడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని కేసులలో నేరస్థులకు శిక్షలు పడి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ, ప్రమాదాలను అరికట్టాలని తెలిపారు. శాంతి భద్రతలను పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరిస్తూ సోషల్ మీడియాలో ప్రజలలో ప్రత్యేకంగా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, ముందస్తు సమాచారాన్ని తెలుసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాను ప్రశాంత వాతావరణంలో కొనసాగేలా ప్రతి ఒక్కరూ కీలకంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతిరోజు రాత్రి సమయాల్లో గస్తీ నిర్వహిస్తూ, ఎలాంటి దొంగతనాలు నేరాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత రెండు నెలలు జిల్లా వ్యాప్తంగా జరిగిన కేసుల వివరాలను ప్రస్తుత స్థితిగతులను సిబ్బందిని అడిగి తెలుసుకుని విచారించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, బి.సురేందర్‌రెడ్డి, సీఐలు, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్సైలు, డీసీఆర్బి, ఎస్‌బి, ఐటి కోర్, కమ్యూనికేషన్, ఫింగర్ ప్రింట్, సైబర్ క్రైమ్, సిబ్బంది పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ఒకరికి మూడు సంవత్సరాల జైలు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వడం లేదనే కోపంతో సొంత కోడలినే హత్యాయత్నానికి పాల్పడిన మామకి అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి జి.శ్రీనివాస్ మూడు సంవత్సరాల జైలు శిక్ష వెయ్యి రూపాయల జరిమానా విధించినట్టు నిర్మల్ జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... నర్సాపూర్‌కు చెందిన నేరస్తుడు బైండ్ల భోజన్న మద్యానికి బానియ్యాడు. డబ్బులు ఇవ్వకపోయేసరికి కక్ష్య పెంచుకొని, మే 7వ తేదీ మధ్యాహ్నం సమయంలో తన కోడలితో డబ్బుల గురించి గొడవ పడి ఇనుప సాలకతో దాడి చేశాడు. నేరస్తుడి కోడలు బైండ్ల స్వాతి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై పాకాల గీత కేసు నమోదు చేసి, నేరస్తున్ని రిమాండుకు తరలించి, చార్జిషీట్ దాఖలు చేయగా, మెజిస్ట్రేట్ నేరస్తుడు బైండ్ల భోజన్నకి మూడు సంవత్సరాల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించినట్టు తెలిపారు.

నేరం చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరు..

సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుంచి తప్పించుకొలేరని, ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పైకేసులో నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన వై.రమణరావు, అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి పాకాల గీత, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ డల్లు సింగ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ మహేందర్‌సింగ్ కానిస్టేబుల్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చడమే లక్ష్యం

నవతెలంగాణ-బేల

గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉద్యోగులుగా మార్చడమే మనపల్లె స్వచ్ఛంద సంస్థ లక్ష్యమని సంస్థ వ్యవస్థాపకులు బద్దం నర్సింగ్ రెడ్డి అన్నారు. గతంలో ఎంతోమంది ప్రముఖులు గ్రంథాలయాల్లో చదువుకొని ఉన్నత స్థితిలో స్థిరపడ్డారని గుర్తు చేశారు. స్థానిక అవాల్‌పూర్ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ సుమారు రూ.50వేలతో అవాల్‌పూర్ గ్రామంలో నూతన లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యోగాలకోసం పోటీ పడుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పోటీ పరీక్షల పుస్తకాలను అందిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోర్డినేటర్ ప్రసూన్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాందేవ్, పంచాయతీ కార్యదర్శి నితిన్, గ్రామస్తులు భోయర్ నరేందర్, రాకేష్, సాయి ఉన్నారు.

గులాబీ పురుగు ఉధృతి

నవతెలంగాణ-బేల

ప్రస్తుత పరిస్థితుల్లో పత్తి పంటలో గులాబి రంగు పురుగు ఉధృతి కనబడుతుందని జిల్లా ప్రాంతీయ పరిశోధన శాఖ సైంటిస్ట్ డా.రాజశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని శంషాబాద్ శివారు ప్రాంతంలో వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి డా.ఓం ప్రకాశ్, డా.అశ్వినిలతో కలిసి పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు ఇంకా రెండు సార్లు పత్తిని తీసిన అనంతరం రెండో పంటకు వెళ్లాలని అంతకు ముందు వాటిని నివారించడానికి సస్యరక్షణ చర్యల్లో భాగంగా మందులను పిచికారి చేస్తే కొంత వరకు గులాబి రంగు పురుగు ఉధృతి తగ్గించ వచ్చని అన్నారు. పంట వేసిన రకం, ప్రస్తుతం పంట కాలం, పంట పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ఆలయ పాలక వర్గం ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-జైనథ్

అత్యంత ప్రసిద్ధి చెందిన ఆలయ అభివృద్ధే లక్ష్యంగా నూతన పాలకమండలి సభ్యులందరు కృషి చేయాలని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని లక్ష్మీ నారాయణస్వామి ఆలయ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేల్చి, టపాసులు కాలుస్తూ, డప్పు చప్పుళ్లతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్‌తో పాటు పాలకవర్గ కమిటీ సభ్యులు ఈఓ వామన్ రావు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలక వర్గానికి కంది శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ అడ్డి రూకేష్ రెడ్డి చైర్మన్ నియమితులైనందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు విలాస్ రావు పటేల్, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ కోడిచర్ల సుదర్శన్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ పుంద్రు వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పుంద్రు భీమ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, నాయకులు మునిగేల విట్టల్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ అభివృద్ధికి నిధులివ్వాలి

- ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్
- సమీకృత కలెక్టరేట్ పనుల పర్యవేక్షణ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మారుమూల జిల్లాగా ఉన్న ఆదిలాబాద్ అభివృద్ధికి గత ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు సరైన నిధులు ఇవ్వడం లేదని ఎంపీ గోడం నగేష్ ఆరోపించారు. జిల్లా అభివృద్ధికి నిధులివ్వాలని అన్నారు. మంగళవారం న్యూహౌజింగ్ బోర్డు కాలనీలో రూ.69 కోట్లతో నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ సముదాయ పనులను ఎమ్మెల్యే పాయల శంకర్‌తో కలిసి పరిశీలించారు. పనులు జరుగుతున్న విధానాన్ని ఆర్‌అండ్‌బీ ఈఈ నర్సయ్య, ఎంపీ, ఎమ్మెల్యేలకు వివరించారు. మ్యాప్‌ను పరిశీలించి, పనులు నత్తనడకన సాగడంపై ఆరా తీశారు. పనుల్లో వేగం పెంచాలని సూచించారు. అదే విధంగా ప్రాజెక్టు మేనేజర్ మనోహర్ ఎమ్మెల్యే పాయల శంకర్ ఫోన్‌లో మాట్లాడి పనులను సమయంలోగా నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఎంపీ, ఎమ్మెల్యేలను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న భవనాలు, వివిధ శాఖల రోడ్లపై ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా నిర్వహించామన్నారు. గత ప్రభుత్వ హాయంలో అనేక భవనాలకు శంఖుస్థాపనలు అయి పనులు 10 నుంచి 90 శాతం వరకు పూర్తి అయి పనులు మధ్యలోనే నిధులు లేని కారణంగా ఆగిపోయాయన్నారు. ఆ పనులను జరిపించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. అదే విధంగా కేంద్రం నుంచి రావాల్సిన ఎలాంటి అనుమతులైన వచ్చే విధంగా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. మారుమూల జిల్లా అయిన ఆదిలాబాద్‌కు గత, ప్రస్తుత ప్రభుత్వాలు నిధులు విడుదల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు.అనంతరం ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రూ.69 కోట్ల సమీకృత కలెక్టరేట్ సముదాయ పనులు ప్రారంభమై సంవత్సరం కావస్తున్న ఇప్పటివరకు 25 నుంచి 30 శాతం వరకే పనులు జరిగాయన్నారు. ఈ విధంగానే పనులు సాగితే ఇంకా నాలుగు సంవత్సరాలు అయిన పనులు పూర్తికావన్నారు. గతంలో మంజూరై శంఖుస్థాపనలు జరిగి మధ్యలో ఆగిన భవనాలను పూర్తి చేసేలా కృషి చేస్తామన్నారు. దీనిపై ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. బీసీ, సోషల్ వెల్ఫర్, పంచాయతీరాజ్, ఐటీడీఏ శాఖల పరిధిలో రోడ్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నిధులు, ఆటంకాలకు గల కారణాలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. సమైఖ్య పాలనలో ఆంధ్రకే నిధులు వెళ్లేవని భావించి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. 11 ఏండ్ల తరువాత కూడా అదే వివక్ష కొనసాగుతుందన్నారు. అభివృద్ధి కేవలం రంగారెడ్డి, హైదరాబాద్ చుట్టు పక్కల నియోజకవర్గాలకే పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈ రమేష్, ఏఈ ప్రవీణ్, బీజేపీ నాయకులు ఉన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తుడుం దెబ్బ మహాసభను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ గోడం గణేష్ అన్నారు. మంగళవారం కుమురంభీం కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బుధవారం ఉట్నూర్ ఆదివాసీ భవన్‌లో ఉదయం 10గంటలకు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఈ మహాసభలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తుడుం దెబ్బ జిల్లా కమిటీలు, డివిజన్ కమిటీలు, మండల కమిటీలతో పాటు తుడుం దెబ్బ అనుబంధ సంఘాలు, ఆదివాసీ విద్యార్థి, ఆదివాసీ మహిళా, ఆదివాసీ నిరుద్యోగ, ఆదివాసీ రైతు, ఆదివాసీ యువజన సంఘాలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అదేరోజు తుడుం దెబ్బ ఉమ్మడి ఆదిలాబాద్ నాలుగు జిల్లాల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్టు తెలిపారు. జిల్లాల జిల్లా కమిటీతో పాటు డివిజన్, మండల కమిటీలు, తుడుం దెబ్బ అనుబంధ సంఘాలు, మిత్ర సంఘాలు, రాయిసెంటర్ సార్మెడీలు, గ్రామ పటేల్స్, ఉద్యోగ, ఉపాధ్యాయ, మేధావి బుద్ధిజీవులు, ఉద్యమకారులు ఆదివాసీ ప్రజలు సకాలంలో హాజరై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ వెట్టి మనోజ్, ఆదివాసీ మహిళా సంఘం జిల్లా కన్వీనర్ గోడం రేణుక, ఆదివాసీ మహిళా సంఘం జిల్లా కోకన్వీనర్ ఉయిక ఇందిర, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా కోకన్వీనర్ మర్సుకోల అశోక్, ఆదివాసి మహిళా సంఘం డివిజన్ కోకన్వీనర్ సోయం లలిత, ఆదిలాబాద్ రూరల్ మండలం అధ్యక్షులు మెస్రం కేశవరావు, డివిజన్ ప్రచార కార్యదర్శి కుడిమేత ప్రకాష్, ఉపాధ్యక్షులు తొడసం ప్రకాష్, ఆదిలాబాద్ రూరల్ మండలం ఉధ్యక్షులు గెడం రాము, సభ్యులు మర్సుకోల భారత్, ఉయిక దినేష్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ బ్యాంకింగ్ సదస్సుకు ఆదిలాబాద్ వాసి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నవంబర్ 22 నుంచి 24 వరకు జరగనున్న అంతర్జాతీయ బ్యాంకింగ్ సదస్సు ఆదిలాబాద్ పట్టణంలోని హెచ్‌డీఎఫ్సీ మెయిన్ బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్ బెజ్జంకి భరత్ రాష్ట్రం నుండి ఎంపికైనట్లు బ్యాంకు మేనేజర్ శ్రీ చారి తెలిపారు. ఈ సదస్సులో బ్యాంకింగ్ సంస్కరణలు, సేవలు, సైబర్ క్రైమ్, డిజిటల్ కరెన్సీ, ఆన్‌లైన్ పేమెంట్ తదితర అంశాలపై సెమినార్ ఉంటుందని, ఈ సదస్సుకు ప్రపంచంలోని వివిధ దేశాల నుండి దాదాపు 200 మంది బ్యాంకు ఉద్యోగులు పాల్గొంటున్నారన్నారు. బ్యాంక్ అభివృద్ధి, డిపాజిట్ల సేకరణ, బ్యాంకు సర్వీస్‌కు సంబంధించి చేస్తున్న కృషిని గుర్తించి బ్యాంక్ రీజినల్ హెడ్ వెంకటేష్ చెల్లావార్, క్లస్టర్ సర్కిల్ హెడ్ కరుణాకర్ రెడ్డి, క్లస్టర్ హెడ్ సీతారామరాజు అంతర్జాతీయ సదస్సుకు భరత్‌ని ఎంపిక చేశారన్నారు. బెజ్జంకి భరత్ బ్యాంకాక్ సదస్సు ఎంపికైన సందర్భంగా బ్యాంకు సిబ్బంది, కుటుంబ సభ్యులు బంధువులు, మిత్రులు, అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

ప్రజాపాలనపై కళాకారుల ప్రచారం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఆదిలాబాద్ మండలంలోని వాన్వాట్ గ్రామంలో మంగళవారం కళాకారులు ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాలు, పాటల ద్వారా ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులపైన కళాకారులు ఆటపాటలతో అలరించారు. వాన్వాట్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మసీదుల అభివృద్ధి కోసం రూ.86 లక్షలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నియోజకవర్గానికి ఎస్‌డీఎఫ్ కింద మంజూరైన రూ.4 కోట్ల నిధులలో 21 శాతం రూ.86 లక్షలను మసీదుల అభివృద్ధి కోసం కేటాయించినట్టు కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో మైనార్టీ పెద్దలు, నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సంబంధించి ప్రొసిడింట్ కాపీలను అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి ఫలితం ఆశించకుండా 115 పనులకు సంబంధించి ప్రతి గ్రామంలోనూ ప్రొసిడింగ్‌లు ఇచ్చామన్నారు. ఆదిలాబాద్ అభివృద్ధే లక్ష్యంగా, అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా అందరినీ కలుపుకునిపోయి ముందుకుసాగుతామని తెలిపారు.

డిసెంబర్ 1న మాలల సింహ గర్జన సభ



నవతెలంగాణ-నేరడిగొండ

డిసెంబర్ 1న హైదరాబాదులో నిర్వహించే మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని మాలల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేష్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సంఘం కార్యనిర్వాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్న 35 లక్షలు మాలలున్నారని తెలిపారు. ఒక వర్గం మాలలు ఈ రాష్ట్రంలో లేరని ఆరోపించడం సరికాదని, ఆత్మ గౌరవం కోసం రేపటి భవిష్యత్తు భావితరాల కోసం మన ముందర సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సింహగర్జన సభ కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నక్క మహేందర్, సీనియర్ నాయకులు మద్దెల చందర్, నాగన్న, ఏరు రాజేశ్వర్, ఏరు గంగారం, దావుల భోజన్న, సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.


పొలిటికల్ సైన్స్ పోస్టుకు దరఖాస్తులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బంగారిగూడ తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాలలో పొలిటికల్ సైన్స్ పోస్టు ఖాళీని గంటల భోదన ప్రతిపాదికన నియమించుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ బి.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థి పొలిటికల్ సైన్స్ పీజీటీ కోసం ఎంఏ పొలిటికల్ సైన్స్, బీఈడీ పూర్తి చేసి ఉండాలన్నారు. బుధవారం నుండి ఈనెల 22వ తేదీ వరకు తమ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

మద్యం బాటిళ్లు అప్పగింత

నవతెలంగాణ-నిర్మల్ టౌన్



ఎక్సైజ్ శాఖకు మంగళవారం ఆర్టీసీ అధికారులు మద్యం బాటిళ్లు అప్పగించారు. కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ నుంచి నిర్మల్‌కు వస్తున్న రాజధాని ఏసీ బస్సులో దొరికిన 3 వ్యాట్ 69 విస్కీ బాటిళ్లను డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం అధికారులకు అప్పగించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్, రాజశేఖర్, ఎస్.రాజశేఖర్, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా వాసులకు చోటు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

టీయూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా వాసులకు చోటు దక్కినట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, జలంధర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర సహధ్యక్షులుగా సుజాత, అల్లూరి భూమన్న, సంయుక్త కార్యదర్శులుగా రంగినేని రామారావ్, గంద్రత్ నారాయణ, కోడమెత భీంరావు, కార్యదర్శులుగా అరుణ, రాజేశ్వర్, ఆడిట్ కమిటీ సభ్యులుగా యాదగిరీలకు చోటు కల్పించినందులకు రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర శాఖకు ఎన్నికైన సభ్యులు కృషి చేయాలని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోరారు.